జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



రంగారెడ్డి మంగళవారం 16 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పొట్టిశ్రీరాములు యావత్ తెలుగు

# ప్రజల ఆస్తి



- పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని 'డే ఆఫ్ శాక్రిఫైస్'గా ప్రకటన
- అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తామన్న ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అపహాస్యం చేసింది
- పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరు 'వాసవీ పెనుగొండ'గా మార్పు
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన సీఎం

**అమరావతి**

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని ఇకపై అధికారికంగా 'డే ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగాల దినం)గా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన త్యాగానికి గుర్తుగా రాజధాని అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తామని వెల్లడించారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్యం కోసం, ఆ తర్వాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు - మిగతా3లో



## లోక్‌సభలో వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లు

- వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును జేపీసీ పంపే అవకాశం
- ఒకే గొడుగు కింద వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ అనే కొత్త కమిషన్‌ను ఏర్పాటు
- 12 మంది సభ్యులతో కూడిన వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ అనే అత్యున్నత కమిషన్ ఏర్పాటు
- ఒకే కమిషన్ ద్వారా విద్యా ప్రమాణాలు కఠినంగా అమలు చేయవచ్చు

## మాట ఇచ్చారు.. పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చారు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులు ఖర్చు



**చిలకలూరిపేట**

శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మాట ప్రకారం లైబ్రరీ, 25 కంప్యూటర్లను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులతో అందజేశారు. డిసెంబర్ 5న చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ పేరెంట్స్ మీటింగు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శారద ఉన్నత పాఠశాలకు విద్యార్థులు అడగడంతోనే లైబ్రరీ 25 కంప్యూటర్లను నా సొంత నిధులతో పంపిస్తానని తెలియజేసి మాట ప్రకారం పది రోజులకే లైబ్రరీ కావలసిన బుక్స్, 25 కంప్యూటర్లు పంపించి కూటమి ప్రభుత్వం యొక్క పనితీరును తెలియజేశారు. శారద జిల్లా - మిగతా3లో

# సహకారం అందించండి



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఢిల్లీలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ
- రాష్ట్రంలో చేపడుతున్న విద్యా సంస్కరణలను కేంద్ర మంత్రికి వివరణ
- 11 నవోదయ విద్యాలయాలు, రూ.4,400 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి
- 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతి కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- ఏపీ ప్రభుత్వ చర్యలను అభినందించిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు పాల్గొన్నారు. రాష్ట్రంలో - మిగతా3లో

## భారత్ సహా 25 దేశాల్లో వీసా దరఖాస్తు కేంద్రాల్లో సర్వీసు ఫీజు

- జనవరి 1 నుంచి కొన్ని కేంద్రాల్లో అమల్లోకి పెంపు నిర్ణయం

## ఐసిస్‌తో సంబంధాలు.. ఉగ్రవాదుల అరెస్ట్



- ఐసిస్ ఉగ్రసంస్థ ఆదేశాల మేరకు భారత్‌లో ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం
- దేశవ్యాప్తంగా పలు చోట్ల భారీగా సోదాలు
- గత నెలలో ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) అప్రమత్తం




# జగన్‌కు దూరమవుతున్న ఫ్యామిలీలు

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మంచి పట్టున్న పొలిటికల్ ఫ్యామిలీలు జగన్ వెంట నడిచాయి. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి తో ఉన్న అనుబంధం, ఆపై సామాజిక వర్గ ప్రభావంతో చాలామంది నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, కేతిరెడ్డి ఫ్యామిలీ.. వంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాలు జగన్ వెంట నడిచాయి. అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఫ్యామిలీలకు ప్రాధాన్యత తగ్గింది. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, వై వి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి నేతలకు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యమిచ్చారు. ఆర్థికంగా కూడా చేయూతను అందించారు. అందుకే ఆది నుంచి జగన్ వెంట నడుస్తున్న ఫ్యామిలీలు దూరమైనట్టు కనిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ ఫ్యామిలీల అండ ఎక్కువ. శ్రీకాకుళం(నుంచి అనంతపురం వరకు కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన కుటుంబాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాయి. అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా జగన్ వద్ద వారికి అనుకున్నంత ప్రాధాన్యం లేదు. ఆ బాధతోనే చాలామంది ప్రత్యామ్నాయం లేక పార్టీలోనే కొనసాగుతూ సైలెంట్ గా ఉన్నారు. జగన్మోహన్ రెడ్డికి చెబితే వినరు.. తమ విషయంలో అస్సలు ప్రాధాన్యం ఇవ్వరు అన్న



బాధ వారిలో ఉంది. ఆ కారణంతోనే సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు చాలా రోజులు పార్టీకి దూరంగా ఉండిపోయారు. ఫలితాలు వచ్చిన తర్వాత పూర్తిగా సైలెంట్ అయిన ఆయన ఇటీవల మళ్ళీ యాక్టివ్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు, ఆయన వ్యవహార శైలి చాలామంది సీనియర్లకు రుచించడం లేదు. తాము జగన్మోహన్ రెడ్డి కోసం త్యాగం చేస్తే.. తమ త్యాగాలను అస్సలు పట్టించుకోవడం లేదన్న బాధ చాలామంది సీనియర్లలో ఉంది.నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. అందుకే జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని భావించారు. తన ఫ్యామిలీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజమోహన్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, కుమారులు గౌతంరెడ్డి, విక్రమ్ రెడ్డి అంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం గట్టిగానే పని చేశారు. అయితే గౌతమ్ రెడ్డి మరణం తర్వాత ఆ కుటుంబానికి క్రమేపి ప్రాధాన్యం తగ్గింది. రాజమోహన్ రెడ్డి సూచనలను జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం మానేశారు. దీంతో ఆయన తీవ్ర మనస్థాపంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీలో ఉండడం వేస్ట్ అన్నట్టు ఒక నిర్ణయానికి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయత కలిగిన కుటుంబం ఆళ్ళ కుటుంబం. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డిజగన్ వెంటే అడుగులు వేశారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి సైతం జగన్మోహన్ రెడ్డి కోసం, ఆయన నాయకత్వం బలపరిచేందుకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆరాటపడ్డారు. ఎంతగానో కృషి చేశారు. అయితే వారి కృషికి తగ్గ గుర్తింపు ఇవ్వలేదు జగన్మోహన్ రెడ్డి. చివరకు మంగళగిరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డికి టికెట్ కూడా ఇవ్వలేదు. దీంతో ప్రస్తుతం ఆ ఫ్యామిలీ అసంతృప్తితో ఉంది. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి రాజ్యసభ పదవీకాలం జూన్ తో ముగియనుంది. ఆ కుటుంబం సైతం పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

# 6 వందలకోట్లతో బెజవాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి

**విజయవాడ :** అమరావతి రాజధానికి దీటుగా విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి మోడ్ లో అభివృద్ధి చేయడానికి రైల్వే శాఖ సంసిద్ధమైంది. ఇప్పటికే ప్రతిపాదనలపై ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ 661.11 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేయడంతో రైల్వే యంత్రాంగం ఈ ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది.మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ వంటి తరహాలో అమరావతి రాజధానికి అతి సమీపంలోని విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రతిపాదనలు రూపొందించారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి కావాల్సిన బ్లూ ప్రింట్ ను కూడా తయారు చేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో 83.367 చదరపు మీటర్లుగా నిర్ణయించుకోగా వ్యాపార లావాదేవీలకు, స్టాల్స్, హోటల్ లాంటివి దగ్గర నుంచి రైల్వే కోటర్స్, స్టేషన్ కార్యాలయం వరకు 81.948 చదరపు మీటర్లలో అభివృద్ధి చేయనున్నారు. బెజవాడ రైల్వే స్టేషన్ ను విజయవాడ నగరానికి ఆకర్షణీయంగా నిలిచే విధంగా తూర్పు, పడమర వైపు ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు.తూర్పు ముఖద్వారం వైపు పార్లమెంటు ముఖద్వారానికి ధీటుగా సూపర్ లుక్‌తో ఆకట్టుకునే విధంగా నమూనాలను ఇప్పటికే తయారు చేశారు. అలాగే పడమర వైపు వన్ టౌన్ ప్రాంతమంతా కూడా వ్యాపారాలకు ప్రసిద్ధి. ఆ ప్రాంతంలో రైల్వే స్టేషన్ లో సైతం వివిధ వ్యాపారులకు అనుకూలంగా ఉండే విధంగా భవనాలను నిర్మిస్తున్నారు. ఇందులో రెండు మూడు అంతస్తులు వ్యాపారులకు అనుకూలంగా నిర్మించడానికి రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్ లో మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. అయితే పెరిగిన రైళ్లకు తోడు



ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా పెరిగింది. దీంతో బడ్జెట్ను కూడా కేటాయించారు.ఇదిలా ఉండగా రైల్వే స్టేషన్ కు తూర్పు వైపు బయట ఉన్న సిటీ బస్టాండ్, స్కూటర్ పార్కింగ్ దగ్గర నుంచి టవర్ క్లాక్ ప్రాంతమంతా కూడా ఈ అభివృద్ధిలో మార్పులు చోటుచేసుకుని ఉన్నాయి. ఈ ప్రాంతం దగ్గర్లో స్టేషన్ కు చెందిన 41.70 చదరపు మీటర్ల ప్రాంతంలో జి ప్లస్ టు భవనం నిర్మించనున్నారు. అలాగే పడమర వైపు జి ప్లస్ టు 6.647 చదరపు మీటర్ల పరిధిలో భవనాలను నిర్మించనున్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో రైల్వే అధికారులు చర్చలు జరిపారు. తూర్పు వైపు నిర్మించనున్న ముఖద్వారం కానీ జి ప్లస్ టు వంటి భవన నిర్మాణాలే కానీ అన్నిటికీ అనుకూలమైన ప్రదేశం ఉండగా పడమర వైపు గాంధీ హిల్ కొండ ప్రాంతంలోని 100 మీటర్ల మేర ఇప్పటికే రైల్వే వెస్ట్ బుకింగ్ కార్యాలయం, టీటీల విశ్రాంతి భవనంతో పాటు ఆర్పీఎఫ్ విశ్రాంతి భవనాలు నిర్మించి ఉన్నాయి. రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఇప్పటికే గాంధీ హెల్కొండ ప్రాంతంలో మరికొంత భాగం స్టేషన్ అభివృద్ధికి కేటాయించాలని ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చలు జరిగినట్టు సమాచారం దీనికి ప్రభుత్వం సానుకూలం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

# బాహుబలి రాకెట్ ప్రయోగానికి సిద్ధం

**నెల్లూరు :** ఇస్రో.. ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్‌ను తీసుకెళ్లి ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, చైనా , అమెరికా లాంటి దేశాలు మనల్ని అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు ఇస్రో కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి చేరుకుంది.. ఐదేళ్ల క్రితం వరకు చిన్న చిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో ఇపుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే లెవల్ ఉన్న రాకెట్‌ను తయారు చేసింది.. మరో నాలుగైదు రోజుల్లో ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి బ్లూబర్డ్?6 ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహాన్ని ఒఎం-03 ఓ6 అనే రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది బ్లూబర్డ్ శాటిలైట్. భారత్?అమెరికా సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నాయి. ఇస్రో రాకెట్ ప్రయోగ తేదీని ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఈ నెల 15 నుంచి 20 లోపు ప్రయోగం జరగనుంది. ఎల్‌వీఎమ్-3, ఓ6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్, గయా, రష్యా లాంటి దేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో.. ఇప్పుడు ఆ పరిస్థితులను




అధిగమించింది.. ఒఎం ? 03 సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్‌ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్‌ను బాహుబలి రాకెట్‌గా పిలిచేవారు.. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి 2 రాకెట్ అన్నట్లు ఒఎం- 03 అప్‌గ్రేడ్ అయింది.. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది.. ప్రయోగ సమయాన్ని ఇస్రో అధికారికంగా ప్రకటించనుంది.టెక్సాస్ కేంద్రంగా పనిచేసే ం స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్ బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు. ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానం చేసి.. సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది. అక్టోబరు 19న అమెరికా నుంచి బ్లూబర్డ్-6 ఉపగ్రహం శ్రీహరికోటకు చేరి అనుసంధాన పనులు, ఇంధన నింపుదల, తుది తనిఖీల పరిశీలనలు శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. ఇతర ఉపగ్రహాల కంటే మూడున్నర రెట్లు పెద్దదిగా, సుమారు పది రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేయనుంది. ఇదే రాకెట్ ద్వారా భారత్ చేపట్టనున్న గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది ఇస్రో.

## పొట్టిశ్రీరాములు యావత్ తెలుగు ప్రజల ఆస్తి

-మొదటిపేజీ తరువాయి

పొట్టిశ్రీరాములు. పాలకుల వివక్షకు గురైన తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించారు. ఆయన కృషితోనే 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం, 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాయి. కొందరు ఈ తేదీలపై అనవసర రాజకీయం చేస్తున్నందునే, ఆయన ఆత్మార్పణ చేసిన రోజునే త్యాగాలకు గుర్తుగా నిర్వహించాలని నిర్ణయించాం" అని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ తెలుగు ప్రజల ఆస్తి, గుండె చప్పుడు అని కొనియాడారు. పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. అమరావతిలో స్మృతి వనంతో పాటు, చెన్నైలో ఆయన తుదిశ్వాస విడిచిన భవనాన్ని, నెల్లూరులోని నివాసాన్ని మెమోరియల్స్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ గతంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరు పెట్టారని, తాను కూడా నెల్లూరు జిల్లాకు పొట్టిశ్రీరాములు పేరు పెట్టానని గుర్తుచేశారు.

**మహా కుట్ర చేశారు**

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర పన్నారు. అసలు రాజధానే లేకుండా చేసి ప్రపంచం ముందు రాష్ట్రాన్ని అపహాస్యం చేశారు. కనీసం రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి కల్పించారు. కానీ ఇప్పుడు మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అని అన్నారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని, 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ విధానం వల్లే రహదారులు, విమానాశ్రయాలు అభివృద్ధి చెందాయని, ఇది పార్లమెంటరీ కమిటీ కూడా సమర్థించిన ఉత్తమ విధానమని అన్నారు. కాలేజీలు ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరును 'వాసవీ పెనుగొండ'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. దీంతో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న పలు కీలక నిర్ణయాలను లోకేశ్ ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి వివరించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో పఠన, గణన నైపుణ్యాలు పెంచేందుకు 'గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్' కార్యక్రమం, అభ్యసన సామర్థ్యాల కోసం క్లిక్కర్ ఆధారిత ఇంటరాక్టివ్ క్లాస్‌రూమ్‌లు ప్రవేశపెట్టామని తెలిపారు. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' పేరుతో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నామని, బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తీసుకొచ్చామని వివరించారు. దేశంలోనే తొలిసారిగా కడపలో ఏర్పాటు చేసిన సెంట్రల్ స్మార్ట్ కిచెన్ గురించి కూడా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. అనంతరం, రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహకారంపై మంత్రి లోకేశ్ పలు విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి ప్రతిపాదించిన 11 జవహర్ నవోదయ విద్యాలయాలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే, ఇప్పటికే కేటాయించిన 12 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. సమగ్ర శిక్ష సంస్కరణల్లో భాగంగా స్టార్స్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రానికి రూ.4,400 కోట్ల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.1,270 కోట్ల అదనపు నిధులకు ఆమోదం తెలపాలని, పీఎం పోషణ్ పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా 155 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఈ సందర్భంగా, గుంటూరు జిల్లా చినకాకానిలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేసిన మోడల్ ఆటిజం సపోర్ట్ సెంటర్‌ను ప్రారంభించాలని లోకేశ్.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆహ్వానించారు.

## మాట ఇచ్చారు.. పాఠశాలకు కంప్యూటర్లు ఇచ్చారు

-మొదటిపేజీ తరువాయి

పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఆర్డీవో మధులత, మండల విద్యా శాఖ అధికారులు తాహశీల్దార్, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ అందరూ



పాల్గొని ఉన్నత పాఠశాలలో లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మా కోసం ఇంత చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు అని తెలియజేశారు.

## భోగాపురంలో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుసిటీ..




-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చెందుతున్నాయి. ఈ రంగాల మార్కెట్ విలువ 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. అయితే, ఈ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో లేవు. దేశం ప్రస్తుతం పైలట్లు (12-15%), ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, భద్రతా నిపుణుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఏటా కేవలం 8 వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే పట్టభద్రులవుతున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో 0.5 శాతమే కావడం గమనార్హం. ఈ నైపుణ్యాల కొరతను అధిగమించే లక్ష్యంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 160 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఎడ్యుసిటీని నిర్మించనున్నారు. ఇది ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు అంకితమైన దేశంలోని మొట్టమొదటి సమీకృత విద్యా, ఆవిష్కరణల కేంద్రంగా (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్) నిలవనుంది. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల బ్రాంచ్ క్యాంపస్‌లు, పరిశోధన కేంద్రాలు, స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. మేకిన్ ఇండియా, జాతీయ విద్యా విధానం వంటి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ భారతదేశాన్ని ఏవియేషన్, ఏరోస్పేస్ విద్య, ఆవిష్కరణలలో ప్రపంచస్థాయి లీడర్ గా నిలబెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో యుటిఎఫ్ ఎస్ఎస్‌సి -2026 మోడల్ ప్రశ్నాపత్రాల విడుదల





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 15 :** గుడిబండ :మండలంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గుడిబండ బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ రొద్దం వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి -2026 మోడల్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కె. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా యుటిఎఫ్ సంఘం సి, డి గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మోడల్ పేపర్లను రూపొందిస్తోందని తెలిపారు. ఈ ప్రశ్నాపత్రాలు విద్యార్థులు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల బాలికలు కష్టపడి చదివి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మడకశిర మండల అధ్యక్షులు వి.యన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి వై. జోగప్ప, మండల గౌరవ అధ్యక్షులు ఈ. నరసింహమూర్తి, మహాత్మ జ్యోతిబా పూలే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "పల్లె పల్లెకు చిర్రి అన్న కార్యక్రమం ప్రారంభించిన "పోలవరం ఎమ్మెల్యే చిర్రి "





పోలవరం నియోజకవర్గంలో సమస్యలు లేకుండా చేయడమే తన దేయమన్నాడు ఎమ్మెల్యే.

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి .

జిల్లా కార్యదర్శి గడ్డం మడుగు రవికుమార్.

**డిసెంబర్..15(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండలం కేంద్రంలో అంకన్నగూడెం పంచాయతీలో "పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి" అన్నా కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో సమస్యలు లేకుండా చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు సమర్పించారు. వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను టీ షర్ట్స్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వెట్టి సింగరాజు, గోపి, శ్రీను, భాష, పద్దం వెంకటకృష్ణ, నాలి శ్రీను, కోలా మధు తదితరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు




**గుంతకల్లు డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):** పత్తి,మొక్క జొన్న, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి కొనుగోలు చేయాల ని, భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని సోమవా రం తాసిల్దార్ కార్యాలయం ముందు సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ అధ్యక్షన సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు మాట్లాడుతూ ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, భూమి లేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకుగాను 6 కోట్ల 70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభు త్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తు న్నది. కనీసం గోనె సంచులను రైతాం గానికి అందించడంలో విఫలమవుతుంది. తేమ శాతం పేరుతోనూ, ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారు. కనీసం పంటను అరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడా నికి పట్టాలు కూడా ఇవ్వడం లేదు. కొనుగోలు కేంద్రం, రైతు సేవా కేంద్రం, రవాణా ఇన్చార్జి లు, కస్టోడియన్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్స్ కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్న రన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వీరభద్ర స్వామి,సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.గోపీనాథ్, సీపీఐ మండల కార్యదర్శి పి.రామురాయల్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి.గౌస్, రైతు సంఘం నీయోజికవర్గ కార్యదర్శి వై.రామాంజినేయు లు,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పీసీ.కుళ్లాయప్ప, ఏఐటీయూసీ మండల కార్యద ర్శి ఈశ్వరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.దేవేంద్ర,జనసేవ రాష్ట్ర ఇన్స్పెక్టర్ కె.మురళి, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యుడు దాసరి శీన,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యుడు చితాంబరం, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, దోనుముక్కల శాఖ నాయకుడు మధు బాబు,మిల్ అమాలి నాయకులు ఆటో యూనియన్ నాయకులు, సిపిఐ పట్టణ నాయకులు, రూరల్ పార్టీ నాయకులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి అర్పించిన ఎంపీడీఓ శ్రీనివాసులు



**ప్యాపిలి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్యాపిలి ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం రోజు మండల కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, 1952 డిసెంబర్ 15 న ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు పొట్టి శ్రీరాములు గారు ఆత్మ బలిదానం చేశారని అయన కొనియాడారు. పొట్టి శ్రీరాములు గారు 1901 లో మద్రాస్ ప్రెసిడెన్సీ లోని నెల్లూరు లో జన్మించారని, ఆయన తన విద్యాభ్యాసాన్ని ఇంజనీరింగ్ లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగం లో చేరారన్నారు. మహాత్మా గాంధీజీ ఉద్యమాల ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని వివరించారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం అయన చేపట్టిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయి వేసిన వ్యక్తి శ్రీరాములు గారని తెలిపారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. 58 రోజుల పాటు దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 న తన ప్రాణాలను పొట్టి శ్రీరాములు గారు త్యాగం చేశారని, అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజల ఆకాంక్షలను గుర్తించి 1953 లో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని వివరించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంలో అయన సిద్ధాంతాలను పాటిస్తూ, సమాజానికి సేవ చేయాలని సంకల్పించాలని, అయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వారిపైన ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, అంగన్వాడీ సూపర్వేజర్ దేవకృపమ్మ,ఎమ్ ఈ ఓ వెంకటేష్ నాయక్, ఏ పి ఎమ్ క్రిష్ణమూర్తి, హౌసింగ్ ఏ ఈ వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి,పంచాయతీ సెక్రటరీ శివ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా లో బైక్ ర్యాలీ లో పాల్గొన్న ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** మాజీ ముఖ్యమంత్రి జగనన్న,జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి,ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు కోటి సంతకాల పత్రాలను తాడేపల్లి కి కేంద్ర కార్యాలయం కు తరలిస్తున్న సందర్భంగా అనంతపురం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వైఎస్ఆర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నీ నిర్వహించారు. ఈ ర్యాలీ కి ఉరవకొండ నియోజకవర్గం 5 మండలాల నుంచి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో రాకెట్ల అశోక్,కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి, కూడేరు మండల కన్వీనర్ బై రెడ్డి రామచంద్రా రెడ్డి,ఉరవకొండ పట్టణ కన్వీనర్ ఇడిగా ప్రసాద్,గందోడి మారేష్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,మంజునాథ్ రెడ్డి, కుడేరు మండలం ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసులు,కుమ్మర రాంమోహన్,ముద్దలపురం సర్పంచ్ ధనుంజయ,మరుట్ల 2 వ కాలని యువజన విభాగం అధ్యక్షుడు దొంగల బయప రెడ్డి,బూత్ కమిటీ అధ్యక్షులు దొంగల ఈశ్వర్ రెడ్డి,మరుట్ల 1 వ కాలని మురళి యాదవ్,నాగేశ్వర్ రెడ్డి,ఉదిరిపికొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిబంధనలకు లోబడుతూనే మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని

అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు.



**డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ విజయ్ కుమార్, డిపిఓ వసుమతి జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి తదితరులు అర్జీలు స్వీకరించారు.

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి ..తొలుత అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఇతర అధికారులతో కలసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి అసలైన నిర్వచనం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వారి జీవితమని అన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనటమే కాకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అద్యుడైన అమరజీవి జీవితాన్ని నేటి యువత తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.

పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత చూపాలి..జిల్లా నలుమూలల నుండి వారి సమస్యల పరిష్కారం కొరకు ఎంతో వ్యయ ప్రయాసల కొనర్చి అర్జీదారులు వస్తుంటారని, అటువంటి వారి సమస్యల పట్ల నిబంధనలు పాటిస్తూనే మానవత్వంతో కూడిన నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చడం పై వివిధ ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అందించిన వినతిపత్రం ను ప్రభుత్వానికి అందచేస్తానని జిల్లా కలెక్టర్ వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరం హరనాథపురం సర్కిల్ లో అట్టహాసంగా మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం





**డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా అటల్... మోదీ సుపరిపాలన బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరులో అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు. హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, డివి కృష్ణా రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు. దేశానికి దిశానిర్దేశం చేసిన నిస్వార్థ నేత వాజ్ పేయి. దేశంలో సుపరిపాలన, అభివృద్ధికి చిరునామా వాజ్ పేయి. భారతదేశ చరిత్రలో వాజ్ పేయి ప్రస్థానం సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. అటల్ బిహారీ వాజ్ పేయి సేవలను కొనియాడుతున్న నేతలు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రజాజ్యోతి న్యూస్ డిసెంబర్ 15 :** ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామ సమీపంలో అహోబిలం రోడ్డులో ఉన్న డాక్టర్ నరసింహారెడ్డి గార్డెన్స్ లో సోమవారం 1986-87 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, పూర్వ విద్యార్థి , వ్యాపారవేత్త జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఎక్కడో స్థిరపడిన స్నేహితులందరూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసి తమ కష్టసుఖాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చక్కని విందు భోజనం ఏర్పాటు చేసి అతిథులను సత్కరించారు. అందరినీ ఒక త్రాటిపై చేర్చిన జయచంద్రారెడ్డిని కూడా పూర్వ విద్యార్థులందరూ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తేజ న్యూస్ టీవీ ప్రతినిధి ప్యాపిలి శ్రీధర్, ఎస్వీ రాజారెడ్డి,కొండా రెడ్డి, రామకృష్ణ, రవి,సుబ్రహ్మణ్యం, రఘు, పుల్లారెడ్డి బాబయ్య పరమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సాగు ఉత్పత్తులే ఆరోగ్యానికి మూలం..



**ప్యాపిలి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం యమ్.యమ్.టి.యల్ భీమేష్ గారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన ఆకుకూరలు మరియు కూరగాయల స్టాల్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వయంగా పండించిన ఆకుకూరలు మరియు కూరగాయలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. కార్యక్రమానికి హాజరైన యమ్.ఆర్.వో భారతి గారు మాట్లాడుతూ "ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేసిన పంటలు తక్కువ ఖర్చుతో పాటు భూసారాన్ని కాపాడుతూ పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతుకు మాత్రమే కాదు, సమాజానికి కూడా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గార్లదిన్నె, రాచెర్ల యూనిట్ ఇన్చార్జ్ పి. రంగడు, రవికుమార్ (ఈడిపి), 14!మంది ఐసీఆర్పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని

ఎస్ కే పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య




**గుంతకల్లు డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమా న్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగము మరియు తెలుగు శాఖ సంయుక్తంగా ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. కళాశా ల ప్రిన్సిపాల్, మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం గురించి ఘనతను కొనియాడారు. ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ శ్రీమతి జమిలా బిబీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం తన ఆత్మార్పణ ప్రాణ త్యాగం గురించి అనేక విషయాలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. నారాయణ మాట్లాడు తూ తెలుగు ప్రజల కోసం తెలుగు జాతి కోసం తెలుగు రాష్ట్రం కోసం ఆయన త్యాగం మరువలేనిదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు భీమ లింగయ్య, ధనశ్రీ,అరుణ జ్యోతి దేవి చైతన్య,వై. వనజమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైనల్ కు చేరిన రుద్రవరంమహిళా ఉపాధ్యాయుల టీం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 15 :** త్రో బాల్ గేమ్ లో రుద్రవరం మండల మహిళా ఉపాధ్యాయులు ఫైనల్ కు చేరినట్లు ఎంఈఓ వీర రాఘవయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల14 న నంద్యాల డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయినీయులకు జరిగిన త్రో బాల్ గేమ్ లో రుద్రవరం టీము ఆళ్లగడ్డ టీంను సిరివెళ్ల టీమును గోస్పాడు టీముల మీద గెలుపొంది ఫైనల్ కు చేరుకోవడం జరిగిందన్నారు. ఫైనల్ పోటీలో పాణ్యం జట్టుపై 16 తేదీన 10 గంటలకు నూనెపల్లె ఎన్జీవోస్ కాలనీ లోని మున్సిపల్ హై స్కూల్ లో టోర్నమెంట్ జరుగుతుందన్నారు. పాణ్యం టీం మీద గెలుపు గెలుపొందేందుకు రుద్రవరం టీం ఉపాధ్యాయులు త్రో బాల్ టీం సన్నద్ధముగా ఉందన్నారు.

# స్వర్గీయ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన నడయాడిన ప్రదేశంలో నివాళులర్పించడం గొప్ప విషయం





## రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు డా.పొంగూరు నారాయణ.

**డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నెల్లూరులోని జువ్వలదిన్నె గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి ఘన నివాళులర్పించిన అనంతరం పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారితో గతంలో చర్చించడం జరిగిందని నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత వివరంగా చర్చించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలలో ముఖ్యమంత్రి గారితో కలిసి పాల్గొనవలసి ఉన్నదని ఆయన తెలిపారు. ఆయన నిరాహార దీక్ష చేసిన 58 రోజులు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతిలోని సిఆర్డిఏ పరిధిలో ఏర్పాటు చేయుటకు 6.8 ఎకరాలు కేటాయించడం జరిగిందని పనులు పూర్తి కా పోతున్నాయని ఆయన తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడడానికి తొలి అడుగు వేసి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆధ్యుడు అయ్యారన్నారు. జువ్వలదిన్నెను ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఈరోజు పొట్టి శ్రీరాములు నివాళులర్పించడం ఇది రెండోసారి జరిగిందని రెండవది జువ్వలదిన్నె జరగడం సంతోషదాయకమన్నారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగం తెలుగువారి ఆత్మగౌరవం కో సం జరిగిందన్నారు. ఇక్కడ ఉన్న విదేశాలలో ఉన్న తెలు గువారు తల ఎత్తుకునే విధంగా చేశారన్నారు. బడుగు, బల హీన వర్గాల వారి సమానత్వం కోసం పాటుపడ్డారన్నారు. గ్రా మాల అభివృద్ధి ఆయన చిరకాల వాంఛ కోరిక అని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్మారకార్థం అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారని దానికి స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్ గా పేరు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని అందరికీ ఆరాధ్యదాయకమని అన్నారు.58 రోజులపాటు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణము గావించుకున్నారని అన్నారు. ఆయన స్మరకార్థం అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ దిగ్గజమని నగరాల అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్నారన్నారు. జువ్వల దీన్నే లో కోటి 90 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతోపాటు గ్రామస్తులు కోరిక మేరకు అనువైన చోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అమరజీవి వర్ధంతి రోజున జువ్వలదిన్నెకి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఆయన పేరుతో ఆయన నడియాడిన ప్రదేశంలో లైబ్రరీ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఆఫీసర్ల అభ్యున్నతికి అమరజీవి ప్రాణత్యాగం చేశారన్నారు. పబ్లిక్ సర్వీస్ లలో ఆఫీసర్లు అందరూ ప్రజల కోసం కోసం పనిచేయాల్సిన . అవసరం ఉందన్నారు జువ్వల దిన్ని సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పొట్టిశ్రీరాములు స్మారక భవనం నిర్వహిస్తున్న ప్రకాష్, నాగేశ్వరరావు మాట్లాడి పలు వివరాలు సబ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం కార్యక్రమం అనంతరం జువ్వలదిన్నె హార్బర్ ను రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు మంత్రి పొంగూరు నారాయణ స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బక్కుబడి చైర్మన్ అబ్దుల్ అజీజ్ మరియు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .

# శ్రమజీవుల స్వేచ్ఛా పతాక సిఐటియు ఎర్రజెండా





**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** పని గంటల మహత్తర పోరాటంలో ఆవిర్భవించిన శ్రమజీవుల స్వేచ్ఛా పతాక సిఐటియు ఎర్రజెండా అని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి,టి శివరాం,మండల కన్వీనర్ ఏవి భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ బి నాగమద్దయ్య సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు నక్కీ శ్రీకాంత్ అన్నారు.సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా కేంద్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక కొండపేటలోని మోటార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యాలయం దగ్గర సీనియర్ నాయకులు జి.కొండయ్య సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కోట్లవారిపల్లి సిఐటియు కార్యాలయం దగ్గర,బీసీ హాస్టల్ ఆటో స్టాండ్ దగ్గర,మున్సిపల్ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నది.కార్మిక హక్కులు,సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల తో పాటు దేశీయ పరిశ్రమల రక్షణ స్వావలంబన కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నది. సంస్కరణల పేరిట ప్రజలపై పడుతున్న భారాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నది. స్కీం వర్కర్లు ఇతర అసంఘటితరంగ కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న ఆందోళన పోరాటాలకు అండగా నిలుస్తున్నది.ప్రకృతి వైపరీత్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి తోడ్పాటును అందిస్తున్నది.ఉద్యోగ కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది.అయితే కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా కార్మిక హక్కులపై దాడి చేస్తున్నది.కార్మిక వర్గం ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం యాజమాన్యాలకు ప్రయోజనాలు కల్పించే విధంగా 4 లేబర్ కోడ్స్ గా చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నది. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అదాని అంబానీల పరం చేయడానికి తహతహలాడుతున్నది. అందుకే కార్మిక హక్కులు కాల రాసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది.సిఐటియు ఏర్పడిన 55 సంవత్సరాల కాలంలో ఉద్యోగ కార్మిక సమస్యల పరిష్కారం కోసం హక్కులు సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి పలు విజయాలను సాధించింది. సిఐటియు ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టింది.ఈ మహాసభలకు దేశంలోని 29 రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్మిక ప్రతినిధులు, పరిశీలకుల తో పాటు పలు దేశాల నుండి సౌహార్ద ప్రతినిధులు హాజరు అవుతు న్నారు.కనుక విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభల లో భాగంగా జనవరి నాలుగున జరిగే బహిరంగ సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య కుల్లయప్ప నాయకులు సూరన్న వలి నారాయణ రామాంజనేయులు రంగస్వామి శ్రీరాములు నాగేశ్వరరావు రామకృష్ణ శ్రీను రంగడు సుధాకర్ శేఖర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టూరు సచివాలయం లో పొట్టి శ్రీరాముల 73 వర్ధంతి.

## అమరజీవి కి ఘన నివాళి అర్పించిన శెట్టూరు టీడీపీ నాయకులు

**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్ :16( ప్రజా జ్యోతి ):** కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో ని శెట్టూరు మండలం సచివాలయం లో ఈరోజు అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు బాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడాలని, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం యంగ్ డైనమిక్ తెలుగు యువ నాయకులు దేవినేని ధర్మతేజ సూచనల తో శ్రీ అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి శెట్టూరు సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, జిల్లా మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు నగేష్ యాదవ్ , సెట్టూరు గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు సోమనాథ్ యాదవ్, శెట్టూరు టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి వన్నూరు రెడ్డి, సెట్టూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాజహాన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బెలగంటి చంద్రశేఖర్, అంగడి రమేష్, లేపాక్షి టిడిపి సీనియర్ నాయకులు పడసాలి కరెన్న, మంగలి మోహన్, తెలుగు యువత నాయ కులు చెట్ల మారుతి, మాల త్యాప్పయ్య, కురుభ జయరాం, బూత్ కన్వీనర్ నాగేంద్ర యాదవ్, ఎస్ ఎం సి చైర్మన్ మాల తిప్పేస్వామి సచివాలయ సిబ్బంది మరియు కార్యకర్తలు నాయ కులు పాల్గొన్నారు.







# జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

## -CITU - AWAAZ రాస్తారోకో

**ప్యాపిలి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి:** ప్యాపిలి మండలంలోని పెద్ద గ్రామమైన జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చిన్న రహీమాన్, నాయకులు నక్కి శ్రీకాంత్, అవాజ్ కమిటీ నాయకులు రసూల్,కాంగ్రెస్ నాయకులు నాగరాజు,చక్రాల కాజా డిమాండ్ చేశారు. సోమవారం జలదుర్గం బస్టాండ్ లో %జ×ఖ%, ఆవాజ్ కమిటి ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు పద్మశాలి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్యాపిలి మండలం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అతిపెద్ద మండలం గా విస్తరించిందని ఈ మండలాలలోని ప్రజలు మండల కేంద్రానికి పోవాలంటే అనేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలలో ఏ చిన్న పని పడిన అక్కడికి చేరుకోవాలంటే రైతాంగం ఇబ్బందులు వర్ణాతీతం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలు అనంతపురం జిల్లాకు దగ్గరలో కూడా ఉన్నాయంటే ఇక్కడి ప్రజల ఇబ్బందులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని వారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జలదుర్గం గ్రామ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు చిరకాల కోరిక నాకు తెలుసు అని అది జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలన్నదే అంటూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా జలదుర్గ గ్రామాన్ని మండల కేంద్రంగా చేసి ఇక్కడి ప్రజల కోరిక నెరవేరుస్తానంటూ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు.అంతేకాక ముఖ్యమంత్రి తనయుడు మంత్రి నారా లోకేష్ గారు యువగళం పాదయాత్ర సందర్భంగా వారు కూడా హామీ ఇచ్చారని వారు తెలిపారు.కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీ నెరవేర్చడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, జిల్లాలు,మండలాల ఏర్పాటు చేసేందుకు విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో జలదుర్గం గ్రామ పేరు లేకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు చేసే పనికి పొంతనలేదని అధికారంలో ఉంటే ఒక విధంగా లేకపోతే మరో విధంగా రెండు నాలుకల ధోరణి అవలంబించడం సరైనది కాదని వారన్నారు. జలదుర్గం మండల కేంద్రంగా కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఈ గ్రామంలో 15 వేలకు పైగా జనాభా, 2900 హెక్టార్ ల భూమి, ప్రభుత్వ ఆసుపత్రి, హైస్కూల్, పోలీస్ స్టేషన్, హాస్టల్, పశు ఆసుపత్రి, బ్యాంక్, గ్రంథాలయం, పోస్టాఫీస్, అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు 2, రైతు భరోసా కేంద్రాలు 2,, ఎలిమెంట్ స్కూల్ 3 ఉన్నాయనిప్రభుత్వం జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే గంద్రాలా దగ్గర సర్వే 1197 సర్వే నంబర్లో 100 ఎకరాలు మండల కార్యాలయాలకు రోడ్డుపక్కనే ప్రభుత్వ భూమి ఉన్నదని, నాయకులు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జయ సూర్యప్రకాశ్ రెడ్డి స్పందించి కూటమి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేసే విధంగా జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు లేనియెడల రాబోవు రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి ద్వందవైఖరికి వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలను చైతన్యవంతం చేసి కలిసి వచ్చే వారితో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కారక్రమములో %వీుఐజ% జయరామయ్య, %జ×ఖ% నాయకులు గౌండా హుస్సేన్ ,వడ్డే శ్రీనివాసులు, గౌండా.మ ధు,%ఖఎ ూూ% నాయకులు శివ, ప్రతాప్ రాసిపోగుల, హుసేనాళం ,నాగేశ్వరావు, తిరుపాలు, %ూఔూ్గ% కమిటి నాయకులు మాసూమ్, మహబూబ్ బాషా, ఖలీల్ రుసుం పీర్, ఇదురు, పామ్ బాషా, హుస్సేన్ పీర్ , మహిళా నాయకులు రాసిపోగుల పుల్లమ్మ, రోజాబీ, హుస్సేన్బి నూర్జహాన్ పాల్గొన్నారు.




# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 15 :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వై సాయి ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ శ్రీమతి నగీనా విచ్చేసి ఆళ్లగడ్డ టౌన్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు అమర్ రహే, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి పొట్టి శ్రీరాములు గారికి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టౌన్ ఎస్సై శ్రీమతి నగిన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి అమరజీవి అయినా పొట్టి శ్రీరాములు గారి త్యాగం తెలుగుజాతి మరువలేని త్యాగం గాంధీజీ సిద్ధాంతాలైన సత్యం అహింస హరిజనోద్ధరణ కోసం ఎనలేని కృషి చేసిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు ఆదర్శం అన్నారు వారి నిస్వార్థ సేవ సమాజ హితం నేటి సమాజానికి మార్గదర్శకం అన్నారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పొట్టి శ్రీరాములు గారు 1952 సంవత్సరం అక్టోబర్ 19వ తేదీన అప్పటి మద్రాస్ లోని బులుసు సాంబమూర్తి గృహం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి 58 రోజుల దీక్షతో 1952 వ సంవత్సరం డిసెంబర్ 15వ తేదీ రాత్రి 11 గంటల 23 నిమిషాలకు తుది శ్వాస విడిచి ప్రాణ త్యాగం చేశారు దాని ఫలితంగా 1953 వ సంవత్సరం అక్టోబర్ ఒకటవ తేదీన భాషా ప్రయుక్త ఆంధ్ర రాష్ట్రముగా ఏర్పడింది పొట్టి శ్రీరాములు గాంధీజీ సిద్ధాంతాలకు ప్రేరణ పొంది ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశభక్తుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని తెలియజేయడం జరిగింది.

# అమర జీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శం





## -పాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ.

**డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** సోమవారం ఉదయం స్థానిక నెల్లూరు పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పాత్రికేయలతో మాట్లాడుతూ స్వర్గీయ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసికావడం గొప్ప విషయం అన్నారు. ఆయన భాషా ప్రయుక్త రాష్ట్రాలకు పితామహుడు అని కొనియాడారు. తల్లి మహాలక్ష్మి తండ్రి గురవయ్య గార్లకు మద్రాసులో జన్మించి ప్రాథమిక విద్యను అభ్యసించారన్నారు. వారి పూర్వీకులు ఉమ్మడి నెల్లూరు జిల్లా జువ్వల దీన్నె లో నివసించారు అన్నారు. తదుపరి ఇంజనీరుగా ముంబైలో విద్యను సానిటరీ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు అన్నారు. గాంధీ హితబోధలు , సహచర్యత్వం ఎంతో స్ఫూర్తిగా పొందారన్నాం ు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి అసువులు బాసారని అన్నారు. ఆయన డిసెంబరు 15, 1952వ సంవత్సరంలో పరమపదించారని అన్నారు. విద్యాభ్యాసం తర్వాత కొంతకాలం రైల్వే శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు అన్నారు. నెల్లూరు వాసి కావడంతో పాటు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించి నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందన్నారు. జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అదేవిధంగా సిఆర్డిఏ పరిధిలో అమరావతి వద్ద 6.8 ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని పనులు పూర్తయి కావొచ్చాయని, త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశానికి కృషి చేశారని ఆయన తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు రాష్ట్రం ఏర్పడడానికి కారణము పొట్టి శ్రీరాములేనని అన్నారు. రాష్ట్రవక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అమరజీవి త్యాగాన్ని గుర్తుగా నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతి పరిధిలో 6.8 ఎకరాలు స్థలం కేటాయించి స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. హరిజనులకు దేవాలయ ప్రవేశాలకై కృషి చేశారని అదేవిధంగా పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ అమర జీవి త్యాగాన్ని అందరూ గుర్తిం చాలని ఆయన యొక్క సేవలను మరుపురానివిగా భావించి విలువలతో కూడిన నైతిక జీవితాన్ని అవలంబించాలని సూచించారు. అమరజీవికి గుర్తుగా జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు స్వలాభం చూసుకోకుండా ప్రజల కోసం పాటుబడిన వ్యక్తి అని కొనియాడారు . నేటి యువతకు ఆయ న యొక్క త్యాగానితిని గుర్తించి విలువలను పాటించాలని ఆయన తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి షఫీ, నగరపా లక సంస్థ అధికారులు, వర్తమాన సమాజ నాయకులు, వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు 18వ జాతీయ మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**జెండాను ఆవిష్కరించిన సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, విశాఖపట్నంలో జరుగు సిఐటియు 18 జాతీయ మహాసభలను జయప్రదం చేయండి. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి,**




**పత్తికొండ డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖ పట్నంలో జరుగుతున్న సిఐటియు 18వ జాతీయ మహాసభల సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పత్తికొండ పట్టణంలోని సిఐటియు కార్యాలయం ముందు ఆటో వర్కర్స్ యూనియన్ అడ్డాల ముందు హమాలి వర్కర్స్ యూనియన్ అడ్డా ముందు సోమవారం సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. జెండా విష్కరణ సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, నిర్వహించి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4 వరకు నిర్వహించే ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు డిసెంబర్ 15వ తారీకు దేశవ్యాప్తంగా సిఐటియు అడ్డాలలో మరియు సిఐటియు కాలనీలో కార్మికుల ఇళ్లపైన జెండాలను ఆవిష్కరించుకోవాలని కార్మికుల బలోపేతాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్, ఆటో వర్కర్ సీనియర్ నాయకులు అంజి, భాష, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఉరుకుందు, రామాంజనేయులు, నడిపి, పులి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగు దొడ్ల నిర్మాణం ఎక్కడ జరగాలి.

## ప్రభుత్వ.సామాజిక భవనాలు పక్కన స్థానిక గిరిజనుల ప్రశ్న.



**అనంతగిరి మండలం. డిసెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రమైన అనంతగిరి సామాజిక భవనం ప్రక్కన ప్రజా అవసరాల నిమిత్తం లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మాణం జరుపుతున్న ప్రజా మరుగుదొడ్లు నిర్మాణం ఎటువంటి ప్రదేశంలో నిర్మాణం జరగాలి ప్రభుత్వ భవనాలు.సామాజిక భవనాలు ఇతర కార్యాలయాలు పక్కన నిర్మాణం జరిపితే ఎంతవరకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజల ప్రశ్న. ఈ నిర్మాణం కేవలం అధికారుల ప్రయోజనానికే తప్ప ప్రజా ప్రయోజనానికి ఎంత మాత్రం ఉపయోగపడదనిఇదికేవలం ప్రజా ధనం దుర్వినియోగంతప్పమరొకటి కాదనిచెప్పున్నారు. మరుగుదొడ్ల నిర్మాణం విషయంపై తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ దోన్నుదొరకు స్థానికులు ఫిర్యాదు చేయగా ప్రజా అవసరాల నిమిత్తం పనులు జరగాలి తప్ప ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు జరిపి నిధులు దుర్వినియోగంచేస్తేసహించేది లేదనివెంటనేపనులునిలిపిస్థానిక ప్రజల సూచనల మేరకు మరుగుదొడ్ల నిర్మాణం జరగాలని స్థానిక ఎంపీడీవోకు ఫోన్లో మాట్లాడి సూచించారు. ఒక్క విషయం అనంతగిరి ప్రజలు గమనించాలిఎక్కడ ఎటువంటి నిర్మాణాలు జరుగుతున్నాయో అధికారులకే తెలియని పరిస్థితి ఏర్పడింది ఇదిమన దౌర్భాగ్యం.

# కార్మిక హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడండి.సిఐటియు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 15 :** సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ పట్టణంలో జరగబోతున్న సందర్భంగా మండల కేంద్రం రుద్రవరంలో సిఐటియు జెండాను సిఐటియు మండల సహాయ కార్యదర్శి గంగన్న ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామ చంద్రుడు, మండల అధ్యక్షుడు టీ.గురెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న హక్కులను కాలరాస్తూ వాటి స్థానంలో లేబర్ కోడ్ లను అమలు చేయుచున్నది. అందువల్ల దేశవ్యాప్తంగా కార్మికుల లోకానికి తీవ్రమైన నష్టం కలుగుతుంది. మోడీ మాటలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించి కార్మిక వర్గానికి తీవ్ర ద్రోహం చేశారు. మండలంలోని అంగన్వాడీల, ఆశ వర్కర్ల,, గ్రామ పంచాయితీ కార్మికులు, మధ్యాహ్నం భోజన కార్మికుల, వివో ఎ, వీఆర్ఏ ల , ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేస్తాననీ ఎన్నికల కంటే ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని తీవ్ర మోసం చేస్తున్నారని, గ్రామపంచాయతీలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లు, పారిశుద్ధ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వ%శీ% ఆదుకోవడం లేదని అన్నా రు. దేశ వ్యాప్తంగా కార్మికులందరీ సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సాగిస్తున్న సిఐటియు జెండా కింద సమైక్య పోరాటాలు కొనసాగించాలని తద్వారా కార్మిక సమస్యల పరి ష్కారం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు దావీ దు, బాలు, అంజి, ఆనంద్, జకరయ్య, మాల మహానాడు నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్యులు, ప్రజలు, టిడిపి నాయకులు



**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్,డిసెంబర్ 15,ప్రజా జ్యోతి :** ఆంధ్ర రాష్ట్రం కోసం ఆశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నేడు ఆత్మకూరు పట్టణం టౌన్ లోని సత్రం సెంటర్లో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహంకు ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు,ప్రజలు,టిడిపి నాయకులు ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. .పొట్టిశ్రీరాములు విగ్రహా నికి పూలమాలలు వేసి వారి సేవలను కీర్తిస్తూ నినాదాలు చేశారు.?ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన మహెూన్నత సేవలను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, ఎస్ఎఫ్ఎస్ సి ఎస్ బ్యాంక్ చైర్మన్ పరిటాల సత్యం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో (పిజిఆర్ఎస్) కార్యక్రమం.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో నేడు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వసంత బాబు,డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరతగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

# శ్రీ సత్యసాయి వ్యాసరచన పోటీల్లో శ్రీ ప్రతిభ విద్యాలయకు ద్వితీయ స్థానం,

## సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అధినేత దాసం శేషారావు





**కాకినాడ జిల్లా డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జయంతి పురస్కరించుకొని ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో 9వ తరగతి చదువుచున్న మేడిబోయిన దేవిఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి స్కూల్ విభాగం ఇంగ్లీష్ మీడియంలో ద్వితీయ బహుమతి పొందినట్లు విద్యాసంస్థల అధినేత దాసం శేషారావు మీడియాకు తెలియచేసారు.కాకినాడలో సత్యసాయి రంగ భజన మందిరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఈ వ్యాసరచన పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 4,182 వివిధ విద్యాసంస్థల నుండి 1,73,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విద్యార్థుల్లో ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థిని మేడిబోయిన దేవి ఐశ్వర్య ఉత్తమ ప్రతిభ కనపరచడంతో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మనీషా,నూకరాజు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియచేసారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన..ఎంఈఓ రమాదేవి



**చింతకొమ్మదిన్నె, శ్రీరామ్ ప్రజాజ్యోతి డిసెంబర్ 15 :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకొమ్మదిన్నె మండలంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ, దివ్యాంగుల అభ్యున్నతికి భవిత కేంద్రం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. దివ్యాంగులు విద్యాపరంగా మాత్రమే కాకుండా శారీరకంగా, మానసికంగా కూడా అభివృద్ధి చెందేందుకు ఐఈఆర్టీలు వసుధ, షకీరా బేగం మరియు ఫిజియోథెరపిస్ట్ కోహినూరు భాను నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె ప్రశంసించారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో పాల్గొన్న దివ్యాంగులకు ఎంఈఓ రమాదేవి మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం వెల్లివిరిసింది

# అవగాహన కార్యక్రమాల పైల్ ను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారికి అందజేసిన... ఏపీ సి హెచ్ ఆర్ పి యఫ్ లీడర్స్



**కాకినాడ జిల్లా డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఫోరం లీడర్స్ కాకినాడ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని వారి కార్యాలయంలో కలిసి నేషనల్ కన్స్యూమర్ డే కి సంబంధించిన అవగాహన కార్యక్రమాల పైల్ ను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మా సంస్థ లీడర్స్ ఆధ్వర్యంలో స్కూల్స్, కాలేజీలు, రేషన్ షాపులు, పెట్రోల్ బంక్ లు ఆర్టీసీ కాంప్లెక్స్ లలో వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్యం చేస్తున్నామని తెలిపారు ఆధిక ధరలు వస్తువు నాణ్యత కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్టీ ల విషయం తదితర అంశాలపై క్షుణ్ణంగా వినియోగదారులకు వివరిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో డిఎస్వో, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొట్టేటి నాగ శేషు కుమారి జిల్లా అధ్యక్షుడు బెల్లపుకొండ శరత్ పాల్గొన్నారు

# రాచన్నగూడెంలో 'పల్లె పల్లెకు చిర్రి అన్న కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే.





## .గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు లేకుండా చేయడమే తన ధ్యేయం ఎమ్మెల్యే.

**డిసెంబర్..15(ప్రజా జ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు లేకుండా చేయడమే తన ప్రధాన లక్ష్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా చేపట్టిన 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని గ్రామస్థులు తమ సమ స్యలపై ఎమ్మెల్యే పిర్యాదులు సమర్పించారు. వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులకు వెంటనే ఫోన్ ద్వారా సూచనలు, ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం రాచన్నగూడెం, జిల్లెళ్లగూడెం, లంకాలపల్లి గ్రామాల క్రీడాకారులకు ప్రోత్సాహకంగా వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కరాటం సాయి, ప్రధాన కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వనమా వెంకటేశ్వరావు, శివాజీ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బండారు అనిల్, బోడపాటి వెంకటేశ్వరావు, కొప్పుల కార్తీక్, గొడుగుల కిరణ్, వీరమల్ల శ్రీను, పేరుబోయిన దాము, బరగడ రాజు, తోట పండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవర్ష్ హాస్పిటల్ 9వ వార్షికోత్సవ వేడుకలు





## 9వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య సేవలు

## ౹రోగులకు పలు సేవా కార్యక్రమాలు

**కాకినాడ జిల్లా డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడులో దేవర్ష్ హాస్పిటల్ 9 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం హాస్పిటల్ అధినేతలు డాక్టర్ అంజి నాయక్, డాక్టర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన దేవర్ష్ హాస్పిటల్ 9 ఏళ్ల వైద్య సేవల "విజయ" యాత్ర కొనసాగింది.వార్షికోత్సవ సందర్భంగా డాక్టర్ విజయ,అంజి నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలకు రాయితీ కల్పించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ అంజి నాయక్,డాక్టర్ విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో తొమ్మిదేళ్ల క్రితం స్థాపించిన దేవర్ష్ హాస్పిటల్ నేటితో 9 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు.ఆరోగ్య సంరక్షణలో సాధ్యమయ్యే విధంగా ప్రజలకు సేవలు అందించడం,గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడం లక్ష్యంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.అలాగే తమ హాస్పిటల్ సేవలు ద్వారా ప్రతి కుటుంబంలో ఆరోగ్యం,ఆనందం,భవిష్యత్తును చూడడం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్నివేళలా అత్యవసర వైద్యంతో సహా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.అనంతరం తమ ప్రయాణంలో భాగస్వామ్యులైన వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా వారు సన్మానించారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చిరస్మరణీయం

## - జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, 1952 డిసెంబర్ 15 న ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం చేశారని జిల్లా ఎస్పీ కొనియాడారు. పొట్టి శ్రీరాములు 1901 లో మద్రాస్ ప్రెసిడెన్సీ లోని నెల్లూరు లో జన్మించారని, ఆయన తన విద్యాభ్యాసాన్ని ఇంజనీరింగ్ లో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగం లో చేరారన్నారు. మహాత్మా గాంధీజీ ఉద్యమాల ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని జిల్లా ఎస్.పి వివరించారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం అయన చేపట్టిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయి వేసిన వ్యక్తి శ్రీరాములని తెలిపారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. 58 రోజుల పాటు దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 న తన ప్రాణాలను పొట్టి శ్రీరాములు త్యాగం చేశారని, అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజల ఆకాంక్షలను గుర్తించి 1953 లో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్.పి వివరించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంలో అయన సిద్ధాంతాలను పాటిస్తూ, సమాజానికి సేవ చేయాలని సంకల్పించాలని, అయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వారిపైన ఉందని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో సామాజిక సేవ ఉండాలి.

## మండల విద్యాశాఖ ఉన్నతాధికారులు.




**ముత్తుకూరు, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** విద్యార్థి దశలో సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని మండల విద్యాశాఖ తెలియజేసింది. పిడతా పోలూరు లోని రత్నం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాల కు చెందిన 100 మందితో కూడిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల బృందం నిర్వహించిన సేవా కార్యక్రమాలు సోమవారం ముగియగా చివరి కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్, అదనపు ఎంఈఓ హేమ సుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం విద్యార్థుల బృందం చేపట్టిన కార్యక్రమాలను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై ప్రపూర్ణ చంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వేణుగోపాలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తమ స్మశాన వాటికలో ఎటువంటి నిర్మాణాలు వద్దంటూ నిరసన ర్యాలీ.

## ఆర్డీవో కు వినతిపత్రం అందించిన వెంకట్రావుపల్లి గ్రామస్తులు..





**ఆత్మకూరు డిసెంబర్ 15,ప్రజా జ్యోతి ప్రతినిధి :**తమ గ్రామ స్మశాన వాటికలో ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దంటూ ఆత్మకూరు మున్సిపాలిటీ రెండవ వార్డు వెంకట్రావుపల్లికి చెందిన రజకులు ఆత్మకూరు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఇటీవల తమ గ్రామ స్మశానం వద్ద నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని అడ్డుకున్న వీరు స్మశానం వద్ద నిరసన చేశారు. నేడు మరోసారి ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ జిల్లా రజక వృత్తిదారుల సంఘం నాయకులు మరియు గ్రామ రజకులు, ఇతర కులస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఫ్లెక్సీలను,పాంప్లెట్లను చేతబట్టి మా గ్రామ స్మశాన వాటికలో ఎటువంటి నిర్మాణాలు వద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఆర్టీవో కార్యాలయం ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆత్మకూర్ ఆర్డీవో బి. పావని ను కలిసి తమ సమస్యను వివరించి వినతి పత్రం అందించారు.. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో స్థలాలు ఉండగా తమ స్మశాన వాటిక స్థలాన్ని ఉపయోగించుకోవాలనే ఆలోచన విరమించుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ,జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసులు, కరేటి విజయ్, తలారి నాగమణి, అంకి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**– జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**

**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 148 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు

పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.

ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి





**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని పాతపేట పూల మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర విభజన కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు వారి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోట్ల సూర్య కొనియాడారు. అలాగే పట్టణంలోని పాతపేట నందు 4వ మరియు 5వ సచివాలయాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసిఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని, రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు ,సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ప్రజలు సకాలంలో, పారదర్శక సేవలు అందుకునేలా అధికారులు కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సూచించారు. అనంతరం పాత మున్సిపల్ భవనాన్ని పరిశించారు.

# విద్యా ఉద్యమంపై కమిటీ ఏర్పాటుకు చర్యలు.

## గిరిజన నాయకులు వెల్లడి.

**అనంతగిరి మండలం. డిసెంబర్ 15. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరిజిల్లా అనంతగిరి మండలపరిధి 24.గ్రామపంచాయతీ పరిధి గిరిజన గ్రామాలలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యా విధానం సక్రమంగా అమలు కావట్లేదని. కొందరు ఉపాధ్యాయులు తరచూ విధులకు ఎగనామం పెట్టి సొంత వాలంటీర్లను నియమించుకొని విద్యకు తూట్లు పొడుస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుతో ఆట్లాడుకుంటున్నారని ఈ మధ్యకాలంలో కొందరు ఉపాధ్యాయుల పనితీరుపై పత్రికలలో వార్తలు రావడం. గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం. పాడేరు డివిజనల్ విద్యాశాఖ డిప్యూటీ డీ.ఈ.వో విచారణ నిమిత్తం అనంతగిరి కి రావడం. వంటి అనేక అంశాలు ఉన్న నేపథ్యంలో విద్యా ఉద్యమ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటీ ఏర్పడ్డాక గ్రామాలు పర్యటించి విద్యా సమస్యలు నేరుగా తెలుసుకుని విద్యా ఉద్యమానికి శ్రీకారం చుడతామని. వివిధ వర్గాలకు చెందిన గిరిజన నాయకులు సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి తెలిపారు. ఇతర మండలాలతో పోలిస్తే అనంతగిరి మండలంలో విద్య వ్యవస్థ పూర్తిగా క్షీణించిపోయిందని పేరుకే ఉపాధ్యాయులు. పాఠశాలలు ఉన్న ఉపాధ్యాయులవ్యక్తిగత వాలంటీర్లతో విద్యావ్యవస్థ నడుస్తుందనిఇది ముమ్మాటికీ నిజమని ఈ నిజాన్ని రుజువు చేయడమే విద్యా ఉద్యమ కమిటీ ఆలోచన అని వారు అన్నారు. ఈ కమిటీ లోగ్రామ సర్పంచులు. ఎంపీటీసీ సభ్యులు. జేఏసీ. సభ్యులు గిరిజన సంఘాల ప్రతినిధులు. స్థానిక విలేకరులు తదితర వర్గాలకు చెందిన వ్యక్తులు కమిటీలో ఉంటారని తెలిపారు.





# శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయం



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయమని ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్ కొనియాడారు. ప్రతి సోమవారం పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు నిర్వహించే అన్నప్రసాద సేవను సోమవారం పట్టణానికి చెందిన కురాకల చంద్రశేఖర్, కుమారి, గొంగటి శ్రీనివాసుల రెడ్డి, రమాదేవి దంపతుల సహకారంతో నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా శివోహం వారు ఎంతో మంది ఆకలి తీర్చారని తెలిపారు. ప్రతి సోమవారం సమీప ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు, పట్టణంలోని పేదలకు ఆకలి తీర్చుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ సేవ ను వారు మరింత కాలం నిరాటంకంగా కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, జగన్ మోహన్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయం ను ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 15:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ లోని భోజనశాలను మరియు హాస్టల్ ను పరిశీలించి, అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది, పిల్లలందరికీ నాణ్యతమైన భోజనాన్ని పెట్టాలని భోజన విషయంలో ఏదైనా నాణ్యతలేని భోజనం పెడితే ఊరుకునేది లేదని స్కూల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. పిల్లలు తినడానికి డైనింగ్ హాల్ చిన్నగా ఉందని 600 మంది పిల్లలు తినడానికి సరిపోడం లేదని, ఈ విషయమై మంత్రి నారా లోకేష్ అన్న గారితో మాట్లాడి, డైనింగ్ హాల్ పెద్దగా కట్టిచ్చేలాగా చూసుకుంటామని. అప్పటిదాకా పిల్లలు ఎవరు ఇబ్బంది పడకుండా. ఆల్టర్నేట్ గా ఏదైనా చేసి అందరూ ఒకేసారి తినేలాగా చూసుకుంటామని, అలాగే పిల్లలకి తాగడానికి ఆర్వో ప్లాంట్ మంజూరు చేయడం జరిగింది అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అనంతరం ల్యాబ్ మరియు స్కూల్ టీచింగ్ రూములను తనిఖీ చేసి పిల్లలతో మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఉన్నా కూడా నాకు వెంటనే తెలియజేయండి నేను చూసుకుంటానని తెలిపారు, యాజమాన్యానికి కూడా ఏదైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయండి వాళ్లు స్పందించకుంటే వెంటనే నాకు ఫోన్ చేయండి నేను యాక్షన్ తీసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. పిల్లలు కింద కూర్చొని తినడం చాలా బాధగా ఉందని పిల్లలందరూ పైన కూర్చొని తినడానికి సంబంధించి 80 టేబుల్స్ కావాలని, భూమా శోభనాగిరెడ్డి ట్రస్ట్ తరఫున మేము కూడా కొన్ని ఇస్తామని, అలాగే %ూ%4 స్కీం కింద దత్తత తీసుకునేవారు 130 మంది దాకా ఉన్నారని వారు కూడా స్పందించి ముందుకు వచ్చి పిల్లలకు టేబుల్స్ మరియు పడుకోవడానికి బెడ్స్ సహాయం చేస్తే బాగుంటుందని స్కూల్లో గేమ్స్ పై చాలా మక్కువగా ఉన్నారని, చెస్ రబ్బీ గేమ్ లో సెమీఫైనల్ వరకు వెళ్లడం జరిగిందని వారందరికీ మా నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా గురుకుల విద్యాలయ యాజమాన్యం గులాబీ మొక్కలను నాటడం జరిగింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్విజియం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమరజీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జి ప్రిన్సిపల్ డా.ఎంవి.చాముండేశ్వరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పొట్టి శ్రీరాములు గారు 58 రోజులు పాటు చేసిన అమర నిరాహార దీక్ష ఫలితంగా.మద్రాస్ ప్రెసిడెన్సీ నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేశాడు,దీనికి ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ఆయన చేసిన అక్కుంట దీక్ష ఫలితంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని ఈ సందర్భంగా ఆయనను ప్రతి ఒక్కరు కూడా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా కె.శ్రీధర్, కె.రవి శంకర్,ఎకనామిక్స్ ఇన్చార్జ్ ఎంవి.శేషయ్య అకడమిక్ కోఆర్డినేటర్ సూర్య నాగిరెడ్డి,అధ్యాపకులు షోకత్ అలీ,రాధాకృష్ణ,గోపి,జయమ్మ,తిమ్మరాజు, జెకెసి.మెంటార్ అనిల్ విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడప నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ..( పి జి ఆర్ ఎస్)



కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పి జి ఆర్ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారంపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఏ విభాగానికి సంబంధించిన సమస్యలైనప్పటికీ ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్, ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శైలజ, హెల్త్ ఆఫీసర్ రమేష్తో పాటు అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కారం కొరకు దరఖాస్తులు స్వీకరణ.



## మండల తాసిల్దార్ స్వప్న.

**ముత్తుకూరు, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి)** రెవిన్యూ శాఖ తో పాటు ఇతర శాఖల సమస్యలను పరిష్కారం చేసే ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక నెల ఒక గ్రామం నాలుగు సార్లు సందర్శనాన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ స్వప్న తెలియజేశారు. సోమవారం ఆమె ప్రకటన విడుదల చేయడం జరిగింది. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తూ అదే విధంగా రైతులు అర్జీలు సమర్పిస్తే సమీక్ష నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని మండల తాసిల్దారు తెలియజేశారు. బ్రహ్మదేవి గ్రామంలో ఈనెల 16, 23, 30 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు రైతులు ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి చూపి సమస్యలను పరిష్కారం చేసే విధంగా అర్జీలు ఇవ్వాలని తాసిల్దారు పేర్కొన్నారు

# రైల్వేశాఖా మంత్రిని కలిసిన కడప ఎంపీ




**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సోమవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఢిల్లీ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ని కలిసి మైసూరు – రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కడప వరకూ పొడగించాలని అలాగే మచిలీపట్నం%–%ధర్మవరం ఎక్స్‌ప్రెస్ కు ముద్దనూరులో స్టాపింగ్ కల్పించాలని తన లేఖ ద్వారా కోరిన పార్లమెంట్ సభ్యులు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృత్తురాలికి అంత్యక్రియలు



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎర్రగుంట్ల మండలం,తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో దుగ్గాయి పల్లెకు చెందిన లక్ష్మమ్మ( 75 ) అనే అనాధ వృద్ధురాలుమృతి చెందింది.. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, , ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య , కన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 15 :** ఆళ్లగడ్డ పట్టణంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్ ల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమరజీవి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి "స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డుకు ఎంపికైన స్వర్ణ భారతి హై స్కూల్




**తాళ్లపూడి, డిసెంబర్ 15 ,ప్రజాజ్యోతి న్యూస్ :** విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సాధించింది. దేశ వ్యాప్తంగా విద్యా ప్రమాణాలను ప్రోత్సహిస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ 'బ్రెయిన్‌ఫీడ్' స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను "నేషనల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డుకు ఎంపిక చేసింది.ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బ్రెయిన్‌ఫీడ్ ఆర్గనైజర్ మరియు ప్రముఖ విద్యావేత్త కె.వి. బ్రహ్మం డాక్టర్ సామల నాగరాజ్ చేతుల మీదుగా స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు కు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేశారు. విద్యా విధానంలో వినూత్న మార్పులు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం మరియు ఉత్తమ ఫలితాలను సాధించడంలో స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చూపుతున్న చొరవను గుర్తించి ఈ అవార్డును నిర్వహకులు అందించినట్లు స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణరాజు తెలిపారు

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్క ఆంధ్రుడు గుర్తుంచుకోవాలి

– డా. ఎం. మాధవ



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి" కార్యక్రమం సోమవారం డిసెంబర్ 15న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'పొట్టి శ్రీరాములు' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేశారని, ఆయన చేసిన త్యాగం చాలా గొప్పదని పేర్కొన్నారు. తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం వల్లే తెలుగువారి స్వరాష్ట్ర కల సాకారమై ఆయన అమరజీవిగా కీర్తిని దక్కించుకున్నారని తెలిపారు. తెలుగు ప్రజల హృదయాల్లో పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని తెలిపారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థినులు మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా కళాశాల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పలువురు విద్యార్థినులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతులు మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనవరి 8, 9 & 10 తేదీల్లో అనంత సుస్థిర వ్యవసాయ వేదిక మిల్లెట్ మేళా 2026 నిర్వహణ

**అనంతపురం, డిసెంబర్ 15: (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** – అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఎన్జీఓల ఫోరమ్ అయిన అనంత సుస్థిర వ్యవసాయ వేదిక జనవరి 8 నుండి 10 వరకు అనంతపురంలో మూడవ ఎడిషన్ మిల్లెట్ మేళాను నిర్వహిస్తోంది. సహజ వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్ మరియు స్థానిక వినియోగంపై దృష్టి సారించి 2026 మిల్లెట్ మేళాకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆవిష్కరించారు.– మిల్లెట్లు, తృణధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఈ ప్రయత్నం చేసినందుకు ఏవిఎస్ఎస్ సభ్య ఎన్జీఓలను జిల్లా కలెక్టర్ అభినందించారు. "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మా లైన్ విభాగాలు వేదికతో సహకరిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అసియన్ ఫ్రటెర్నా ఎకాలజీ సెంటర్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు.– లిఈ కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి. మల్లా రెడ్డి, టింబక్టు ప్రతినిధి శ్రీకాంత్, రెడ్స్ డైరెక్టర్ భానుజ మరియు ఇతరులు పాల్గొన్నారు



# పంచాయతీ కార్యదర్శి పాలా శారదా శ్రీనివాస్ సేవలకు విశేష ప్రశంసలు.


జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు
పాల శారద శ్రీనివాస్ పనితీరు ఆదర్శం.
జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు
ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడే వ్యక్తి.



**పాలకొల్లు డిసెంబర్ 15 మనం న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పాలా శారదా శ్రీనివాస్ తన బాధ్యతాయుత సేవలతో ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. విధుల నిర్వాహణలో క్రమశిక్షణ, పారదర్శకత, నిబద్ధతను పాటిస్తూ పంచాయతీ పరిపాలనకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, రికార్డుల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యదర్శి శ్రీనివాస్ చూపుతున్న శ్రద్ధ ఫలితాలు ఇస్తోంది. ప్రభుత్వ ఆదేశాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చూడడంలో ఆయన పాత్ర కీలకంగా ఉందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.ఇదే సమయంలో ఆయన పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో పంచాయతీ కార్యదర్శులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడుతూ, వారి హక్కులు, భద్రత, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.కార్యదర్శుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చొరవ చూపుతున్నారని సంఘ సభ్యులు ప్రశంసిస్తున్నారు.కార్యదర్శిగా విధులు నిర్వహించడంలోనే కాదు, సంఘ నాయకుడిగా కూడా సమన్వయంతో ముందుకు సాగుతున్న పాలా శారదా శ్రీనివాస్ సేవలు పంచాయతీ వ్యవస్థకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధ్యతాయుత పాలన, సేవాభావమే తన ధ్యేయమని ఆయన స్పష్టం చేస్తూ, కార్యదర్శుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటానని తెలిపారు.పంచాయతీ వ్యవస్థను ప్రజలకు మరింత దగ్గర చేసేలా పాలా శారదా శ్రీనివాస్ చేస్తున్న సేవలు జిల్లాలోని అనేక మంది జూనియర్ కార్యదర్శులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎటువంటి సందేహంలేదు.

# .పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై క్రాంతి కుమార్.






**డిసెంబర్..15(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** జీలుగుమిల్లి మండలం కేంద్రంలో రాచన్నగూడెం గ్రామంలో పోలీసుల 'పల్లె నిద్ర చట్టాలు, మరియు సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మరియు భద్రతా అంశాలపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిందని 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని రాచన్నగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ,పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు యొక్క ఆదేశాల పై ఈ కార్యక్రమం ను నిర్వహించిన జరుగుతుందని ఆయన తెలియజేశారు. జీలుగుమిల్లి సీఐ బి.వెంకటేశ్వర రావు , ఎస్సై క్రాంతి మరియు వారి సిబ్బంది గ్రామస్తులతో కలిసి రాత్రి పల్లె నిద్ర లో నిద్రించారు. ఈ కార్యక్రమం గ్రామస్థులకు భద్రత, చట్టపరమైన రక్షణలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా పోలీసు అధికారులు గ్రామస్తులకు అత్యంత ముఖ్యమైన సామాజిక మరియు చట్టపరమైన అంశాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు.యువత మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) బానిసలు కాకుండా ఉండేందుకు, వాటి వల్ల కలిగే ఆరోగ్యపరమైన, సామాజికపరమైన నష్టాల గురించి వివరించారు. పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా రక్షణ కల్పించే పోక్సో చట్టంలోని నిబంధనలు మరియు దాని ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు వివరించారు.సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు, ఓటీపీ మోసాల గురించి వివరించి, సైబర్ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శక్తి యాప్ మహిళల భద్రత కోసం ఉద్దేశించిన శక్తి యాప్ వినియోగం మరియు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలో సిబ్బంది ప్రత్యక్షంగా చూపించారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు చురుగ్గా పాల్గొన్నారు. తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ 'పల్లె నిద్ర' కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యారని, భద్రతా అంశాలపై మంచి అవగాహన కలిగిందని అధికారులు తెలియ చేసినారు

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఉమామహేశ్వర నాయుడు.
వైసీపీ జిల్లా ఇంఛార్జి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఏర్పాటు.
కోటి సంతకాల కార్యక్రమానికి బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న జన సమూహం.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు అనంతపురం జిల్లా కేంద్రంలో వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్,సప్తగిరి సర్కిల్,పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు బైక్ ర్యాలీ జిల్లా పార్టీ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను బలోపేతం చేయడం,పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత విధానాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల విషయంలో తీసుకున్న నిర్ణయం పేద, బడుగు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదని కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. అనంతరం మెడికల్ కాలేజీ ఇలా ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనంలో ఉంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు నాయకులు కలిసి జండా ఊపి వాహనాన్ని సాగనంపారు.ఈ ర్యాలీలో పాల్గొన్న ముఖ్య నాయకులు ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి ,మంగమ్మ,జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ,వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి,నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకె శైలజనాథ్,తలారి రంగయ్య,వి శ్వేశ్వం రెడ్డి,కేతిరెడ్డి పెద్దారెడ్డి,మెట్టు గోవిందరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి (గుంతకల్లు),మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,ప్రజాప్రతినిధులు,వైసీపీనాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గ వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





# పొందూరులో యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ప్రదర్శన

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూన రవికుమార్
- ప్రవేట్ విద్యా సంస్థల్లో ,విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా సినిమా స్క్రీన్ ప్లే
- ప్రతీ ఒక్క విద్యార్థి జ్ఞానాన్ని సముపార్జించుకోవాలి
- జ్ఞానం తోనే ఉన్నత భవిష్యత్
- ప్రాథమిక దశ నుండే మాతృభాష తో పాటు ఆంగ్లాన్ని నేర్చుకోవాలి
- పేపర్ లీక్ చేయడం చట్టరీత్యా నేరం
- ఎమ్మెల్యే కూన రవికుమార్
- పేపర్ లీక్ చేసి ర్యాంక్ లు సాధించే పలు ప్రవేట్ సంస్థలకు ఈ సినిమా చెంపపెట్టు వంటింది
- యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయాలన్నదే నా ప్రధాన ఉద్దేశ్యం : ప్రముఖ నటుడు ,దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో చిత్రీకరించిన యూనివర్శిటీ పేపర్ లీక్ సినిమాను పొందూరు మండల కేంద్రంలో స్థానిక కేవీఆర్ దియేటర్ లో సోమవారం నాడు ఉచితంగా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని , అనుచరులతో కలసి సినిమాను వీక్షించారు. వీరితో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల , ప్రభుత్వ ఉన్నత పాఠశాల , సిస్టం కాలేజీ ఫౌండర్ మోహన్ రావు ,ఆయా పాఠశాలల ,కళాశాలల అధ్యాపకులు ,విద్యార్థులు సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా సినిమా ముగిసిన అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడారు. పేపర్ లీక్ వంటి శీర్షికతో ప్రస్తుతం పలు ప్రవేట్ విద్యా సంస్థలు వల్ల విద్యార్థులు ,యువత ఎదుర్కొంటున్న సమస్యలను, మాతృ భాష ,ఆంగ్ల భాష ప్రాముఖ్యతను క్లుప్తంగా ఆర్ నారాయణ మూర్తి వివరించారని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్య ఎంత ప్రయోజనకరమో ఈ సినిమా ద్వారా తెలుస్తుందన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రాధమిక దశ నుండే మాతృ భాషతో పాటు ఆంగ్లాన్ని కూడా అభ్యసించాల్సిన అవసరం ఉందని ,జ్ఞానం తోనే ఉన్నత భవిష్యత్ సాధ్యపడుతుందన్నారు.స్వార్థంతో పేపర్ లీక్ లు చేయడం వలన కష్టపడి చదివిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ,పేపర్ లీక్ చేయడం అనేది చట్ట రీత్యా నేరమని తెలిపారు. కష్టపడి చదివి ప్రతీ ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ పేపర్ లీక్ చేసి ర్యాంక్ లు సాధించే పలు ప్రవేట్ సంస్థలకు ఈ సినిమా చెంపపెట్టు వంటిందన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యం గా సినిమా చిత్రీకరించడం జరిగిందన్నారు. పలు ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే పరీక్షల్లో ప్రశ్న పత్రాలు లీక్ అవ్వడం ద్వారా కష్టపడి చదివిన వారు నష్టపోతున్నారన్నారు. విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రవేట్ మాఫియా నుండి విముక్తి కల్పించేందుకు ప్రతీ ఒక్కరిలో చైతన్యం రావాలన్నారు. ఈ చిత్రం చిత్రీకరించడానికి సహకరించిన సెంచూరియన్ యూనివర్శిటీ, జె . ఎన్.టి.యు విద్యార్థులకు , విజయనగర , పొందూరు నాటక కళాకారులకు ,సత్యానంద శిష్యులకు,విద్యార్థులతో సినిమాను వీక్షించేందుకు వచ్చిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు ఎమ్మెల్యే కూన రవికుమార్ కు ,కేవీఆర్ దియేటర్ యాజమాని వేంకటేశ్వర రావు ,దియేటర్ నిర్వాహకులు కాలేపు శ్రీనివాస రావు ,దిల్ రాజ్ ఎస్.వి.సి కార్యాలయానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ,తెలుగు యువత మండల అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు ,కాలేపు శ్రీనివాస రావు ( కేవీఆర్ ) ,కిలారి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నిరసన.




**గుత్తి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో గుత్తి,పట్టణంలో నితహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గుత్తి,తహసీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి,రమేష్ బాబు,పట్టణ కార్యదర్శి.రాజు యాదవ్.మండల సహాయ కార్యదర్శి.మధు.పట్టణ సహాయ కార్యదర్శి.నజీర్.సీనియర్ నాయకులు .షఫీ. డానియల్.టియం.బాషా.భాస్కర్.ఆదినారాయణ.షేక్షావలి.ఆటో.రాజు.తదితరులు

# గుత్తి పోలీసుల ఆధ్వర్యంలో మహిళా రక్షణ మరియు ఎస్టీ ఎస్సీ చట్టాలపై అవగాహన




**గుత్తి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి రూరల్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా ఎస్పీ రాజశ్రీ జగదీష్ సార్ గారి ఆదేశాల మేరకు గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసులు సారు మరియు అనంతపురం మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్ బాషా సార్ గారి ఉత్తర్వులు మేరకు మేము మా సిబ్బందితో మరియు శక్తి టీమ్ తో కలిసి గుత్తి మండలంలో ఉన్నటువంటి కరిడికొండ స్కూల్లోనూ , గుత్తి టౌన్ లో ఉన్న కేజీబీవీ స్కూల్ అండ్ కాలేజ్ లోను మరియు గుత్తి టౌన్ లోని అమృత టాక్స్ వెనకాల ఉన్న ఎస్సీ కాలనీలో మహిళలతో మీటింగ్ పెట్టుకుని మహిళల రక్షణ గురించి మరియు పోక్సో చట్టం, ఎస్సీ ఎస్టీ చట్టాలు,%ఝఅశ్రీ% 100 ప్రాముఖ్యతగురించి, సైబర్ మోసాల గురించి, వివరించడం జరిగినది. ఈ ఎస్సై సురేష్ మరియు పోలీస్ బృందం పాల్గొనడం జరిగింది

# హక్కులపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నాం..

కన్స్యూమర్ మరియు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు నాగ శేషు కుమారి



**కాకినాడ జిల్లా డిసెంబర్ 15( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** హక్కులపై వినియోగ దా రులకు సమగ్రంగా అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కన్స్యూమర్ మరియుహ్యూమన్ రైట్స్ మహిళా ఉపాధ్యక్షురాలు కొట్టేటి నాగ శేషు కుమారి తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఫోరం లీడర్స్ కాకినాడ జిల్లా పౌరసంఘరాల శాఖ అధికారి సత్యనారాయణ రాజుకు ఆయన కార్యాలయంలో కలిసి నేషనల్ కన్స్యూమర్ డే కి సంబంధించిన అవగాహన కార్యక్రమాల ఫైల్ ను అందజేయడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో స్కూల్స్, కాలేజీలు, రేషన్ షాపులు, పెట్రోల్ బంక్ లు ఆర్టీసీ కాంప్లెక్స్ లలో వినియో గదారులు ఎక్కడా మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని చైతన్యం చేస్తున్నామని తెలిపారు. అధిక ధరలు వస్తువుల, నాణ్యత కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్టీ ల విషయం తదితర అంశాలపై క్షుణ్ణంగా వినియోగదారులకు వివరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెల్లపుకొండ శరత్ పాల్గొన్నారు

# టీడీపీ ప్రజావేదికలో పొట్టిశ్రీరాములు 73 వర్ధంతి వేడుకలు.

అమరజీవికి ఘన నివాళి అర్పించిన టీడీపీ నాయకులు.




**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్.:డిసెంబర్ 15,(ప్రజాజ్యోతి). :** కళ్యాణదుర్గం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు ప్రజావేదిక నందు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడాలని ,తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 73వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఆ మహా నియునికి ఇవే మ నం అందించే ఘన నివాళులు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజ నేయులు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు,సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ,మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్,షామీర్,డిష్ మురళి,వాటర్ షెడ్ చైర్మన్ గోళ్ళ బొజ్జన్న,సర్పంచ్ లాల్ కృష్ణ,కొత్తపల్లి గోవిందరెడ్డి,చిన్నమల్ల చౌదరి,సునీల్,ఇటుకల రామాంజనేయులు, తలా రి సత్తి,వడ్డే నాగరాజు,డీలర్ శీన,రాజు,మారుతి కుమార్,బంట్రోతు మంజు నాథ్, తిమ్మరాజు పసుపుసైన్యం ఒజు,రామన్న,రామాంజనేయులు,నవీన్,రమణ,శ్రీరామ్,పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ భారీ ర్యాలీ

**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 15 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం, ఆ సంతకాల పత్రాలను కేంద్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమంలో భాగంగా కడప నగరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.జిల్లా పార్టీ కార్యాలయం నుంచి హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు సాగిన ఈ ర్యాలీలో జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రామచంద్రా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గోవింద్ రెడ్డి, కడప మేయర్ పాక సురేష్, ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ముడమాల గురుప్రసాద్ తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు.హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల పత్రాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ వాహనాలను నేతలు జెండా ఊపి ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా రెండు కోట్లకు పైగా సంతకాలు సేకరించినట్లు పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డివిజన్ ఇన్‌చార్జీలు, జోన్ అధ్యక్షులు, డివిజన్ అబ్జర్వర్లు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 14 వ తేదీ నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

ఇంధన పొదుపుతో మంచి భవిష్యత్తు.

విద్యుత్ పొదుపు అందరి బాధ్యత.

జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఇంధన పొదుపు తో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యుత్ పొదుపు అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు ఈనెల 14వ తేదీ నుంచి 20 వ తేది వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికలు,కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ తో కలిసి విడుదలచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంధనాన్ని పొదుపు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా భావి తరాలకు మంచి భవిష్యత్తు ను ఇవ్వవచ్చునని తెలిపారు.ఇంధన భద్రత, ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని అవసరమైన సమయంలోను విద్యుత్ ను ఉపయోగించుకోవడం ద్వార విద్యుత్ ఆదా అవుతుందన్నారు.ఈ కార్యక్రమం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి,ఇంధన శక్తిని పొదుపు చేయడం జీవితం లో ఒక భాగంగా చేసుకోవడానికి ప్రేరణ ఇస్తుందని తెలిపారు.ఇంధన శక్తిని పొదుపు చేయడానికి, ఇంధన శక్తి తయారు చేసే పరికరాలను ఉపయోగించడం,పునరుద్ధరణ వనరులను ఉపయోగించడం వంటి విధాలుగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలనితెలియజేశారు.తదుపరి ఇంధన సామర్థ్యం,పరిరక్షణ ప్రాముఖ్యత,విద్యుత్ ఆదా గురించి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రసంగాలు,ర్యాలీలు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించుటకు వ్యాసరచన పెయింటింగ్ పోటీలు మరియు వర్క్ షాప్, వేబినార్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూతాపం మరియు వాతావరణ మార్పులనుఎదుర్కోవడానికి సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.భవిష్యత్ భావి తరాల వారికి వెలుగులు అందించడం కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తో విద్యుత్ పొదుపు చేయాలనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమము లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు ముదునూరి మురళీ రాజు




**పశ్చిమగోదావరి జిల్లా డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ విధానంపై రాష్ట్రంలోని ప్రజలు నిరసన సంతకాలు చేశారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా లో నరసాపురం పార్లమెంటరీ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల ప్రతుల తో పార్టీ నేతలు ముదునూరి ప్రసాదరాజు, మురళీ కృష్ణంరాజు, కారుమూరి వెంకటేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, పి ఎల్ ఎల్ నరసింహారాజు, చిని మిల్లి వెంకట రాయుడు, గుడాల గోపి, కావూరి శ్రీను ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా విజయవాడలోని వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ స్ఫూర్తితో సాగిందని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగట్టామని, లక్ష్యానికి మించి సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం మా పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమైన నాయకులతో గవర్నర్ ను కలిసి కోటి సంతకాలను అందజేస్తారని తెలిపారు.

# త్యాగంతో చరిత్ర మలిచిన పొట్టి శ్రీరాములు - కలెక్టర్ వినోద్ కుమార్




**బాపట్ల డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** తెలుగు ప్రజల ఆకాంక్షలను రాష్ట్ర రూపంలో నిలిపిన మహాత్ముడు పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో స్మరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఆవిర్భావానికి ఆయన చేసిన త్యాగం దేశ చరిత్రలో శాశ్వత స్థానాన్ని సంపాదించిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇటువంటి మహనీయుల స్మరణతో యువతలో సేవాభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీఓ గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ అనంత రాజు తదితర జిల్లా అధికారులు పాల్గొని పొట్టి శ్రీరాములు సేవలను స్మరించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు భరోసా

- బాధిత కుటుంబానికి రూ. 80 వేలు చెక్ అందజేత

- ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స చేసుకోలేనటువంటి నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57 వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట ( ఎన్టీఆర్ నగర్ ) నివాసితులు అంజిబాబు, మేరీ కుటుంబాలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బాధితులకు చికిత్స నిమిత్తం అయిన ఖర్చు కొరకు ఇరువురికి వేర్వేరుగా రూ.40 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఉమా మహేశ్వర రావు చేతుల మీదుగా రమణారావు అందజేశారు . ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరం అని , ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా సహాయం అందించడం జరుగుతుందని బోండా ఉమా అన్నారు.ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణ మోహన్ , తిరుపతి ,జైపాల్ ,సత్యన్నారాయణ , బాషా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిపాలన అభివృద్ధికి రంగం సిద్ధం టి.గౌతమి సోమశేఖర్.


## కమీషనర్ వంశీ భార్గవ్ ఆధ్వర్యంలో అన్ని వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్..టి.గౌతమి.




**కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.: డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ మరియు సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో భాగంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మునిసిపాలిటీ కార్మికుల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,వారి పనిముట్లు,శానిటేషన్ గురించి20 రోజుల్లో సమస్య తీరుస్తారని వారికి హామీ ఇవ్వడం జరిగింది,వారి వర్కర్ల పెంపు విషయం గురించి కూడా త్వరలోనే పరిష్కారం చూపుతామని వారికి తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా మున్సిపాలిటీలో ఐదేళ్లు కాలంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు వారి ఆదేశాలతో నడుంబిగించారని మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్ తెలుపుతూ ప్రక్షాళన దిశగా అడుగువేశారు.పరిపాలన విభాగంలో సమస్యలను సరిచేస్తూ ముందుకెళ్తున్నారు.మున్సిపాలిటీని గాడిలో పెట్టేందుకు రంగంలో ముందు దిశగా వెళ్తున్న చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్.మరియు ముందుగా అధికారులు,మున్సిపాలిటీ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు.విడుతల వారీగా వారి సమస్యలు నెరవేర్చుందుకు సిద్దమయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,మునిసిపాలిటీ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

# మునిసిపల్ కమిషనర్ కు వైసీపీ నేతలు వినతి.

## విప్ ధిక్కరించిన కౌన్సిలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి...వైసీపీ నాయకులు డిమాండ్.





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్.: డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి).:** కళ్యాణదుర్గం పట్టణ ంలోని మొన్న జరిగిన మున్సి పాలిటీ చైర్మన్ ఎన్నికలలో భాగంగా పార్టీ విప్‌ను ధిక్కరించిన కౌన్సిలర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నేడు మున్సిపల్ కమిషనర్ వంశీ భార్గవ్ కు వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించ జరిగింది.ఈ మేరకు వైసీపీ ప్రజాప్రతినిధులు,స్థానిక నేతలు వివరిస్తూ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సమయంలో పార్టీ అధిష్టానం జారీ చేసిన అధికారిక విప్‌ను కొందరు కౌన్సిలర్లు ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని వైసీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసి,క్రమశిక్షణా రహిత్యానికి పాల్పడిన ఆ కౌన్సిలర్లపై స్థానిక సంస్థల నిబంధనల ప్రకారం అనర్హత వేటు వేయాలని వారు కమిషనర్ ను కోరారు.ప్రజాస్వామ్యంలో పార్టీ విప్ అనేది అత్యంత కీలకమైన అంశం. దానిని ఉద్దేశ పూర్వకంగా ధిక్కరించడం అంటే పార్టీ నిర్ణయాన్ని,వ్యవస్థను అగౌరవ పరచడమని.నిబంధనల మేరకు విప్ ధిక్కరించిన వారి సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని వినతిపత్రం సమర్పిస్తూ అనంతరం వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల పార్టీ విప్ నరేంద్ర రెడ్డి,కౌన్సిలర్లు లక్ష్మన్న,అర్చన,పరమేశ్వరప్ప,కో ఆప్షన్ అబ్జల్,మండల కన్వీనర్లు ఎమ్మెస్ రాయుడు,గోళ్ళ సూరి,పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ,లీగల్ సెల్ హనుమంతరెడ్డి,రామాంజినేయులు,ఎంపీపీలు కంభం చంద్రశేఖర్ రెడ్డి,ఆంజనేయులు మారుతమ్మ,అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు,జిల్లా యాక్టివిటీ సెక్రటరీ ఎర్రంపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత ను సత్కరించిన పార్టీ నాయకులు.

**మాజీ ఎంపీ రంగయ్య ఘనంగా సన్మానించిన..రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రెటరీ లింగప్ప.**

**కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది తలారి రంగయ్య.జిల్లా అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి.**





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణదుర్గం సమన్వయా కర్త మాజీ ఎంపీ,తలారి రంగయ్యను,వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని వారి స్వగృహంలో ఘనంగా సత్కరించిన రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి తెనగల్లు గుర్రం లింగప్ప.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని.పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయా కర్త, డా.తలారి రంగయ్య పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ విభాగాలలో నియమితులైన కుందుర్పి మండలం తెనగల్లు గుర్రం,లింగప్ప,మాజీ సింగల్ విండో అధ్యక్షులు,ఎఅర్.వన్నూర్ రెడ్డి,మాజీ రాష్ట్రా వాల్మీకి డైరెక్టర్ పాలక్షి ఎంపీపీ,కమల నాగరాజు,ఆధ్వర్యంలో సర్పంచ్ గంగాధర్,ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు తిప్పేస్వామి,రాష్ట్ర బి సి సెల్ కార్యదర్శి ఈ.రాము.మాజీ ఎంపీ తలారి రంగయ్య స్వగృహంలో వారిని కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్యను గజ మాలతో రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ తెనగల్లు లింగప్ప ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరిచిపోయి వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పకుండా ఉంటుందని ఈ సందర్భంగా పార్టీ నాయకులకు వివరించారు.అలాగే వైసీపీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డిని వారి స్వగృహంలో కలసి వారికి పుష్ప గుచ్చాని అందజేసి,పూల మాలలు వేసి దుశ్చాలువాలతో పార్టీ నాయకులు అంతా కలిసి ఘనంగా వెంకట రామిరెడ్డి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం ఎంపీపీ,చంద్రశేఖర్ రెడ్డి,కోనాపురం గంగాధర మాజీ సర్పంచ్ తిప్పేస్వామి చేనేత విభాగం తాలూకా అధ్యక్షులు శ్రీనువాసులు,ఐటీ వింగ్ తాలూకా అధ్యక్షులు మర్రిస్వామి,ఎస్సీ మండల అధ్యక్షులు మాజీ డీలర్ గోపాల్,రొడ్డయ్య, అనుమేష్,నియోజకవర్గం సీనియర్ నాయకులు,దొడగట్ట మురళి,రామిరెడ్డి,బిక్కి హరీ శెట్టురు, టైగర్ వన్నూరుస్వామితోపాటు పలువురు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో సమగ్రంగా న్యూట్రిషనల్ కన్వర్జెన్స్ పైలెట్ ప్రాజెక్టు సర్వే..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్సను ప్రారంభించడం ఈఎన్ఎ సి టి ఎస్ అనే పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమ సర్వే జిల్లాలో సమగ్రంగా సాగుతోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాలో.. అమలవుతున్న ఈఎన్ఎ సి టి ఎస్ పైలెట్ ప్రాజెక్ట్ సర్వే కార్యక్రమంపై ఇండి యన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రాజెక్ట్ అసోసియేట్ స్మృతితో పాటు సంబందిత జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఐ ఎస్ బి బిల్ % మెలిండా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సమకూర్చే నిధులతో.. సాంకేతిక మద్దతు ద్వారా పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాల ( ఎన్ డి ఎఫ్ లు) లభ్యత, అందుబాటు మరియు పౌష్టిక సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈ ఎన్ ఎ సి టి ఎస్ (సాంకేతిక మద్దతు ద్వారా పోషకాహారం-వ్యవసాయ కన్వర్జెన్సను ప్రారంభించడం) అనే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో సమగ్రంగా అమలు అమలు అవుతోందన్నారు. గ్రామాలన్నింటిలో పాలు, కూరగాయలు, ఇతర దిగుబ దులను రైతులు పండించి.. మార్కెటింగ్ చేసి ఆదాయం పొందుతున్నారే తప్ప పౌష్టికాహారం ను వారు వినియోగించడం లేదన్నారు. ఈ కారణంగా గ్రామీణ స్థాయి పిల్లల్లో పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు, అడపిల్లల్లో అనీమియా వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఐఎస్ బి సర్వే ద్వారా వెల్లడయినట్లు తెలిసిందన్నారు. ఈ న్యూట్రిషన్ కొరత కారణంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యలను అధిగమించేందుకు చేపట్టాల్సిన పరిష్కార మార్గాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను అనుబంధ శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోను, గర్భిణులు, బాలింతలకు అవసరమైన సంపూర్ణ పోషణకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహార పంటల ఉత్పత్తిని పెంపొందించే దిశగా.. జిల్లాలో ఆయా శాఖలతో సమీక్షించి క్షేత్రస్థాయిలో.. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, నగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవు తున్నార న్నారు. ఈ ఎన్ ఎ సి టి ఎస్ లో రాపిడ్ రెస్పాన్స్ రీసెర్చ్ అనే ప్రత్యేక విభాగం ఉందని, ఇది జిల్లా స్థాయిలో వ్యవసాయం-పోషకాహార కలయికను తెలియజేయడానికి, ఆయా రంగాలకు మద్దతు ఇవ్వడానికి సకాలంలో, డిమాం డ్-ఆధారిత, స్థల-ఆధారిత పరిశో ధనలను చేయడానికీ రూపొందించబడిందన్నారు. అందుకు అనువుగా.. వ్యవసా యం-పోషకాహార విలువల పెంపుదల కోసం ప్రభావవం తమైన కార్యక్రమాలను రూపొందించడానికి, అందుకు తగిన వన రులను గుర్తించే ప్రాముఖ్యతను జిల్లా యంత్రాంగం గుర్తిస్తుందన్నారు. అందుకోసం స్వల్పకాలిక పరిశోధనను చేపట్టడడం జరిగిందని కార్యాచరణ, ఫలితాలు, విశ్లేషణ చేయడానికీ ఈయన ఏ సి టి ఎస్ ప్రతినిధులకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్ళను, కొరతలను గుర్తించి వివరాలను అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రా నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మహేశ్వర కుమార్, సీఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ పీడి రమాదేవి, ఉద్యాన శాఖ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# చింతకొమ్మదిన్నెలో పశువైద్య మందుల కొరత

## - లంచాల ఆరోపణలతో నిర్వీర్యమైన పశుసంరక్షణ వ్యవస్థ

**చింతకొమ్మదిన్నె ఎ ప్రజాజ్యోతి ఎ డిసెంబర్ 15:**ంతకొమ్మదిన్నె మండల వ్యాప్తంగా పశువులకు అవసరమైన పశువైద్య మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రభుత్వ సచివాలయాలు, పశు వైద్యశాలల్లో సిబ్బంది ఉన్నప్పటికీ, గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ సరఫరాలో మందులు అందకపోవడంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కొందరు దిగువ స్థాయి ఉద్యోగులపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తడం కలకలం రేపుతోంది. మండలంలోని పశువైద్యశాలల్లో అత్యవసర మందులు, సెలైన్‌లు కూడా అందుబాటులో లేవని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బయట నుంచి మందులు తెస్తేనే వైద్యం చేస్తామని, లేకపోతే చికిత్స చేయమని చెప్పుతూ లంచాలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పెంట సచివాలయంలోని అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ రోజుకు రూ.1500 నుంచి రూ.2000 వరకు వసూలు చేస్తున్నారన్న ప్రచారం మండలంలో చర్చనీయాంశంగా మారింది.డబ్బులు ఇవ్వని పశుపోషకుల పశువులకు వైద్యం చేయకపోవడం, ఫిర్యాదు చేసిన వారిని బెదిరిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. సకాలంలో వైద్యం అందక 10 బర్రెలు, 30 దూడలు మృతి చెందాయని బాధితులు చెబుతున్నారు.ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో వైద్యం చేయరనే భయంతో చాలా మంది పశు పోషకులు మౌనం వహిస్తున్నారని తెలుస్తోంది. అంతేకాదు, పశువైద్య సిబ్బంది నిర్వహించాల్సిన 'మూవ్‌మెంట్ రిజిస్టర్' నిజంగా ఉందా? దాని వివరాలు ఎందుకు స్పష్టంగా లేవు? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నాగిరెడ్డిపల్లి పశువైద్యుడి స్పందనపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగిని వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.అయితే పశువైద్యులు తమ వాదనలో, గత సంవత్సరం డిసెంబర్ నుంచి ప్రభుత్వం నుంచి మందులు రావడం లేదని, మెడికల్ ప్రతినిధుల ద్వారా ఉచితంగా లభించే మందులతోనే కొంతమేర సేవలు అందిస్తున్నామని తెలిపారు.మండలంలో నెలకొన్న పరిస్థితిపై లంచాలు, అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పశుసంరక్షణ వ్యవస్థను వెంటనే గాడిలో పెట్టాలని పశుపోషకులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగాకలిసిన రామాపురం నూతన ఎస్ ఐ శివకుమార్



**రాయచోటి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోనే మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన రామాపురం మండల ఎస్సై శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం, గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సబ్ ఇన్స్పెక్టర్ కు తెలిపారు.

# త్యాగమే ప్రజాసేవకు బాట - పొట్టి శ్రీరాములు జీవితం నుంచి పోలీస్ సిబ్బంది స్ఫూర్తి పొందాలి: జిల్లా ఎస్పీ



**బాపట్ల డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజాసేవకు అంకితభావం, నిబద్ధత ఉంటేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ఆ మార్గానికి అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయక ఉదాహరణ అని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, వ్యక్తిగత సుఖసౌకర్యాలను పక్కనబెట్టి ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన చూపిన త్యాగబాటే భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు.
ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 1952లో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలుగు ప్రజల చరిత్రలో కీలక మలుపు అని ఎస్పీ తెలిపారు. దీక్ష సమయంలో ఆరోగ్యం క్షీణించినా వెనకడుగు వేయకుండా చివరి శ్వాస వరకు తన ఆశయాన్ని విడిచిపెట్టలేదన్నారు. ఆయన త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం యువతకు, ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి ఆదర్శమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల పట్ల బాధ్యత, విధి నిర్వహణలో నిజాయితీ, సేవాభావం ఉంటేనే పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఆయన మొక్కవోని దీక్షను ఆదర్శంగా తీసుకొని యువత లక్ష్య సాధనలో ముందుకు సాగాలని, పోలీస్ సిబ్బంది ప్రజాసేవే సంకల్పంగా విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డీఎస్పీ పి. బాల మురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారధి, ఏఓ బి. శ్రీనివాసరావు, ఆర్ఐ షేక్ మౌలుద్దీన్‌తో పాటు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమశిల ఉత్తర కాలువ 42 ఆర్ మేజర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు నీటిని విడుదల చేసిన మంత్రి ఆనం.





**ఆత్మకూరు ఆర్.సి. ఇంచార్జ్, డిసెంబర్ 15,ప్రజా జ్యోతి న్యూస్ :**ప్రకృతి సహకారం, సంకల్ప బలంతోనే అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నామని, ఇందుకు నిదర్శనం ఆత్మకూరు మెట్ట ప్రాంతంలోని బీడు భూములకు సాగునీటి జలాలను అందించడమేనని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు సమీపంలోని వింజమూరు రోడ్డు వద్ద నబ్బీనగరం...రాజవోలు మార్గంలో సోమశిల ఉత్తర కాలువ నుంచి 42 ఆర్ మేజర్ కెనాల్‌కు గంగమ్మతల్లికి జలహారతి ఇచ్చి రైతులతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వలన పదిన్నర లక్షల కోట్లు అప్పు మనందరిపై ఉందని, ఎన్నో పనులు చేయాలని ఉన్నా ఆర్థిక వనరుల కొరత వెంటాడుతుందన్నారు. ప్రకృతి సహకారం, సంకల్పబలంతో ప్రాధాన్యత క్రమంలో అవసరమైన పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనేక అటవీశాఖ భూసేకరణ అడ్డంకులను అధిగమించి 42ఆర్ కెనాల్‌ను కష్టనష్టాలకోర్చి తవ్వి నబ్బీనగరం..రాజవోలు నుంచి దిగువ గ్రామాలకు నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అరెస్టులకు కూడా భయపడకుండా ఎంతో శ్రమించి ఈ కాలువను తవ్వించాం. ఈ కెనాల్ నుండి 6 ఉప కాలువల ద్వారా సాగునీరు ప్రవహించడంతో ఆత్మకూరు మండలం 10 గ్రామాల్లోని సుమారు 3వేల ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయని మంత్రి చెప్పారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ... ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని చెప్పారు. ఆత్మకూరులో అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఆత్మకూరులోని ఆంజనేయస్వామి గుడి నుంచి నాలుగు లైన్ రోడ్డు ను మొదలు పెట్టామని చెప్పారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆత్మకూరులో 20 ఎకరాల భూమిని సేకరించి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్టేడియం అభివృద్ధికి 1.80s ోట్ల తో టెండర్ల పిలిచి పనులు మొదలు పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆత్మకూరు నూతన తాసిల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు ఆత్మకూరులో అసంపూర్తిగా ఆగిపోయిన అన్ని పనులను పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు.

### ఆత్మకూరు ఆసుపత్రిలో మరో 150 పడకల ఏర్పాటుకు 16 కోట్లు మంజూరు : మంత్రి ఆనం

ఆత్మకూరు జిల్లాఆసుపత్రిలో ఇప్పుడు ఉన్న 100 పడకలకు అదనంగా మరో 150 పడకలు ఏర్పాటుకు భవన నిర్మాణాలకు మరో పదహారు కోట్లతో టెండర్లు పిలవనన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించినట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దీటుగా ఆత్మకూరు ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు. గత పదేళ్లలో ఆగిపోయిన అన్ని పనులను కూడా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ఆత్మకూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీహరినాయుడు, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్‌చౌదరి, గిరి నాయుడు,ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డివో పావని, తహశీల్దార్ పద్మజ, ఇరిగేషన్‌శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో గంగమ్మకు జల హారతి

## చెరువు అలుగు వద్ద జల హారతి ఇచ్చిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

## వ్యవసాయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత - జగన్మోహన్ రాజు




**రాజంపేట డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** ఒంటిమిట్ట చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయి అలుగు పొంగిపొర్లడంతో గ్రామ దేవత గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి చెరువు అలుగు వద్ద భక్తిశ్రద్ధలతో జల హారతి కార్యక్రమం ను రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో చెరువు నిండడం రైతుల్లో, గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపిందనీ. చెరువు పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొందనీ, రైతే రాష్ట్రానికి వెన్నెముక అని,వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్యత ఇస్తోందని స్పష్టం చేశారు. చెరువులు, కాలువలు, వాగులు పునరుద్ధరణ ద్వారా సాగునీటి వనరులను బలోపేతం చేస్తూ రైతులకు శాశ్వత భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఒంటిమిట్ట చెరువు నిండటంతో ఈ ప్రాంతంలోని విస్తారమైన ఆయకట్టు భూములకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పంటలకు మేలు జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్ రెడ్డి, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి పాల్గొని రైతులతో మాట్లాడారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.చెరువు చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ యానాదయ్య, ఇరిగేషన్ డీఈ, ఏఈ, ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు చెరువు అలుగు, కట్టల పరిస్థితిని పరిశీలించారు. చెరువు నీటి విడుదలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎస్వీ రమణ, వీరాంజనేయరెడ్డి, ఈశ్వరయ్య, శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచ్ లక్ష్మి నర్సయ్య, నారాయణరెడ్డి,ఎంపిటిసి భాష, మౌలాలి మహిమ్, చింతగింజల సుబ్రమణ్యం, బి. శ్రీనివాసులు, చంద్రపాల్, జయసింహారెడ్డి, రోశయ్య, నాగరా జా చంద్ర, శ్రీహరి, రాజారెడ్డి, అయవారయ్య, కట్ట సుబ్బరా యుడు వి వెంకటేష్, శివారెడ్డి,గఫూర్ , రవిశంకర్ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చెరువు నిండుగా ఉండటంతో రాబోయే ఖరీఫ్, రబీ పంటలకు సాగునీటి సమస్య ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ శ్రేయస్సు, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గంగమ్మకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని భక్తిపూర్వకంగా ముగించారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వైసీపీ నాయకుడు.

## గ్రామ కంఠం భూమిని ఆక్రమించే ప్రయత్నంలో దౌర్జన్యం చేస్తున్న వైసీపీ నాయకుడు గోశప్ప.

## తెలిసి,తెలియనట్లు వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు.

## గ్రామకంఠం భూమిని పరిరక్షించాలని టీడీపీ పిర్యాదు.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండలం,మరియు కుందిర్పి స్వగ్రామానికి చెందిన గ్రామ కంఠానికి సంబందించి,ఫాదర్ ఫెర్రర్ దేవాలయం సమీపంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి అవసరమైన కల్లం బండ సర్వే నంబర్ 257-1%జీ% లో సుమారు 50 సెంట్లు భూమి ఖాళీగా వుంది.దీనిపైన కన్నేసిన స్థానిక వైసీపీ నాయకుడు గోశప్ప ఇళ్ళు నిర్మించుకోవడానికి పూనుకున్నాడు.స్థానిక టీడీపీ నాయకులు పలు మార్లు ఆయన చర్యలను అడ్డగించారు.ఈ మేరకు,మండల రెవిన్యూ అధికారులకు,కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారికి స్థానిక టీడీపీ నాయకులు గతంలోనే పిర్యాదు చేశారు.అయినా,సంబదిత అధికారులు ఆయన్ను హెచ్చరించారు,తప్పితే ఇంతవరకు చట్టబద్ధమైన చర్యలు తీసుకోలేదు.దీంతో రెచ్చిపోయిన వైసీపీ నాయకుడు మొన్నటి నుండి ఇంటి నిర్మాణ పనులు చేపట్టాడు.దీన్ని గమనించిన కుందుర్పి టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు బి.రంగనాథ్,రైతులు ఇంటి నిర్మాణ పనులను అడ్డుకున్నారు.ఈ మేరకు, నేడు సోమవారం,కుందుర్పి తహసీల్దార్ కు స్థానిక టీడీపీ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఇప్పటికైనా ఆ స్థలం అవసరాన్ని గుర్తించి,రైతుల ప్రయోజనాల కోసం,ఉపయోగించడానికి తగు చర్యలు తీసుకోవాలని,వినతి పత్రంలో డిమాండ్ చేశారు.అదే విధంగా గ్రామకంఠం భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ, దౌర్జన్యానికి కూడా పాల్పడుతున్నాడని ఈ సందర్భంగా వారు తహశీల్దార్ కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,సీనియర్ నాయకులు బసప్ప,మండ్లీ చెరువు సాగునిటీ అధ్యక్షులు రామమూర్తి,ఐ టీడీపీ మండల కన్వీనర్ అనిల్ కుమార్,టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మహేష్,డీలర్ మద్రిస్వామి,టీడీపీ నాయకుడు సత్తి,శ్రీరాములు,మారుతీ,వెంకటేష్,నరేష్,రాజ్ కుమార్,గంగాధర్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల హై స్కూల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తా భారత పై అవగాహన కార్యక్రమం.




**డిసెంబర్ 16 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ఈ కార్యక్రమంలో బాలికలకు ఐ సి పి ఎస్ పి ఓ సిహెచ్ సమత మాట్లాడుతూ బాలలకి ఎటువంటి ఇబ్బంది కలిగిన 1098 కి కాల్ చేయాలని ఏదైనా సమస్య వస్తే 112 కాల్ చేయాలని మరియు బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని పాజిటివ్ థింకింగ్ గురించి బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి బాల్య వివాహం వల్ల కలుగు నష్టాలు గురించి నష్టాలు గురించి మరియు బాలలపై జరిగే వేధింపులు గురించి బాలనుకున్న హక్కుల గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం నుండి సిహెచ్ సమత సుమ మరియు మహిళ పోలీస్ విభాగం నుండి ఏఎస్ఐ గారు సతీష్ బాబు గారు స్కూల్ హెచ్ఎం గారు మరియు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతికి ఘన నివాళులు




**బాపట్ల డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) బి. బాబురావు అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బాబురావు మాట్లాడుతూ, తెలుగు జాతి స్వాభిమానం, రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని, ఆయన జీవితాన్ని భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆఫీసర్ (ఏ.ఓ) చక్రధరరావు, డిప్యూటీ ఎంపిడివోలు జి. రామకృష్ణ, పల్నాటి శ్రీరాములు పాల్గొని అమరజీవికి నివాళులు అర్పించారు. అలాగే కార్యాలయం సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.

# కమలాపురం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**డిసెంబర్ 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆర్డీవో జాన్ ఎర్విన్ హాజరై ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని పరిష్కార మార్గాలను సూచించాల్సిన ఈ కార్యక్రమంలో ఒక అధికారి నిర్లక్ష్య వైఖరి చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఏఎస్డబ్ల్యుఓ అధికారిణి సమావేశం జరుగుతున్న సమయంలో జడల అల్లికలు, డ్రస్సుల రీల్స్ చూస్తూ టిఫిన్ చేస్తూ సరదాగా గడిపినట్లు కనిపించింది. ఆర్డీవో ఎదురుగా ఉన్నప్పటికీ పరిస్థితిని గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన వేదికలో ఈ తరహా ప్రవర్తన కలకలం రేపింది. ఈ విషయాన్ని అక్కడ ఉన్న మీడియా బృందం గమనించి వీడియోను చిత్రీకరించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** చిన్నమండెం మండలంలోని బోరెడ్డి గారి పల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు అధికారులు నాయకులు దుశలవాలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

# కోటి సంతకాల పేరుతో వైసీపీ నానా యాగి చేస్తుంది

ఎక్కువ మంది సభ్యులు ఉన్న శాసనమండలికి వస్తారు

11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు

మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** కోటి సంతకాల పేరుతో వైసీపీ నానా యాగి చేస్తుందిఎక్కువ మంది సభ్యులు ఉన్న శాసనమండలికి వస్తారు11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు.గవర్నర్ ను కలిసే బదులు వచ్చే శీతాకాల అసెంబ్లీ సమావేశాలకు రండి ప్రజా సమస్యల పై చర్చిద్దాంప్రజలు మనకు ఓట్లేసి మనల్ని గెలిపించినప్పుడు మాట్లాడే హక్కు మనకు ఉంటుంది.ఏదైనా అసెంబ్లీ సాక్షిగా తేల్చుకోవాలే తప్పా.. మీ కింద ఉన్న క్యాడర్ ను ఉత్తేజపరిచేందుకో లేక మీ ఉనికిని కాపాడుకునేందుకో కాదు.బిర్యానీ పొట్లాలు, మందు బాటిల్ ఇచ్చి కలెక్టరేట్లను ముట్టడించడం భావ్యం కాదు.ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలి.ఇప్పుడు ప్రజలు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారు.రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా వైసీపీ కి పరాభవం తప్పదు.ఇవన్నీ గుర్తుంచుకునే వైసిపి వారు ఇలాంటి పనులు చేస్తున్నారు.

## అయ్యప్ప మాలధారణం నియమాల తోరణం

రామాపురం హరిహరాదుల ఆలయం ప్రత్యేక పూజలలో

వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** అయ్యప్ప మాలధారణం నియమాల తోరణమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురం లోని హరి హరాదుల ఆలయంలో సోమవారం అయ్యప్ప మాలధారణ స్వాములుచే జరిగిన పూజల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.శివ లింగానికి ప్రత్యేక పూజలు గావించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ఆరోగ్య రక్ష అని అన్నారు.చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థమన్నారు. ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడినజీవన విధానం , ధార్మిక భావాలు అలవడు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ జనార్దన రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, యోగాంజులు రెడ్డి,ఆదిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చోరికి పాల్పడిన దొంగలను పట్టుకున్న పోలీసులు




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**చోరికి పాల్పడిన దొంగలను పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో సోమవారం నాడు రాత్రి ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బంది తో పట్టుకున్నారు. వీరు విజయనగరం జిల్లా నెలిమర్ల మండలం జరజాపేట గ్రామానికి చెందిన వారిగా గుర్తించామని పేర్కొన్నారు. వీరి వద్ద నుండి చోరికి గురైన అరతులం బంగారం , 7 తులాల వెండి ,రెండవ కేసులో 30 తులల వెండి స్వాధీనం చేసుకుని దొంగలను అందుపులోకి తీసుకున్నామని, కోర్టులో హాజరుపరుస్తామని తెలియజేశారు.

## అర్జీలు త్వరగా పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో – తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు,డిసెంబరు15,(ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు.సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తహసీల్దార్ అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మి నారాయణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమార్ మరియు వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

# ప్రభుత్వం వడ్డెరలకిచ్చిన 'ఎస్టీ' హామీ మరిచినట్లుంది

ప్రభుత్వం వడ్డెర్లకిచ్చిన 'ఎస్టీ' హామీ నెరవేర్చాలి!

వడ్డెర్ల ఏకైకనినాదం ఎస్టీ రిజర్వేషన్ అరణ్యరోదనగా మిగిలిపోవాల్సిందేనా

వ్యాసకర్త : కె.జీవానందం, కన్వీనర్,మేధావుల ఫోరం



**రాయచోటి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** వడ్డెర జాతి 1952 వరకు ఎస్టీ 1976 వరకూ డిఎస్టీ రిజ ర్వేషన్ పొందిం ది.అప్పటినుండి నేటివరకూ బి.సిగా కొనసా గుతోంది.షెడ్యూల్ కులాలు/షె డ్యూల్ జాతుల సవరణ చ ట్టం 1976 ద్వారా లంబాడీ, యానాది,ఎరుకల జాతులను 'ఎస్టీ' జాబితాలో చేర్చారు .అదే సమయంలో ఇదే జాతుల జా బితాలోఉన్న వడ్డెరల ఎస్టీ డి మాండ్ మాత్రం అరణ్యరోద నగానే మిగిలిపోయింది.విముక్త సంచార జాతులలో 39 కు లాలు( 32 కులాలు బిసి ఎలో) ఉన్నాయి.వీరి జీవితాలను మెరుగు పరచడానికి ఉద్దేశించి ప్రభు త్వం నియమిం చిన కమిషన్ల లో బిందేశ్వరిప్రసాద్ కమిషన్ తన నివేదికలో వృతికులాల్లో కొన్ని అంటరానితనంతో పీడిం పబడుతూ,తీవ్ర ఆర్థిక,సామా జిక,రాజకీయ, సాంస్కృతికాం శాలలోనేగాక విద్య,ఉపాధి, ఉద్యోగావకాశాలలో తీవ్ర వెనుకబాటు తనా నికి గుర య్యాయని పేర్కొంది. తెలు గురాష్ట్రాల్లో నేటికీ చట్టసభల్లో కనీస ప్రవేశంలేక పోవడమే ఆజాతుల వెనుక బాటు తనా న్ని సూచిస్తోం దని పేర్కొం ది.రాజకీయ ఎదుగుదలతో బాటు గుర్తింపు గల ఉద్యోగా లు సాధించు కోలేక వారిహక్కులకోసం పోరాడి సాధించుకోలే ని మౌన జాతులుగా మిగిలిపో యాయ ని.వాటిని ఎస్టీ లో చే ర్చాలని సూచించింది.యు.పి.ఎ హయాంలో కేంద్ర సామాజి కన్యాయం సాధి కారత మంత్రి త్వశాఖ బాలకృ ష్ణ రేణకే అధ్యక్షతన వేసిన కమిషన్ కూడా సంచార విముక్త జాతులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తేతప్ప వారి జీవన స్థితిగ తుల్లోమార్పు ఆశించలేమని సూచించింది.ఎన్డీఏ ప్రభుత్వం నియమించిన బికురాంజీ ఇదా తే కమిషన్ 2024 జనవరిలో సమర్పించిన నివేదికలో విము క్త సంచా ర,అర్ధసంచార,ఆది మజాతులకోసం శాశ్వత కమి షన్ ఏర్పాటుచేసి ఎస్సీ,ఎస్టీ అట్రా సిటీచట్టం 1989కి షెడ్యూల్ 3 నుచేర్చి చట్టప రమైన,రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించాలని సిఫార్సుచేసింది.ఈ కమిషన్లు ఇచ్చిన సిఫార్సులు కేవలం నివేదికలకే పరిమిత మయ్యాయితప్ప అమలుకు నోచుకోలేదం.ప్రము ఖ రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు వడ్డెర్లకు ఎస్టీ రిజర్వేష న్ కల్పిస్తామని హామీనివ్వడం, గెలిచిన తర్వాత విస్మరించడం పరిపాటైపోయింది.వడ్డెరలు కోల్పోయిన హక్కులసాధన ఎస్టీ తోనే సాధ్యం. అది వారి న్యాయమైన హక్కు కూడా.

# వైసీపీకి 11 సీట్లు ఎలా వచ్చాయన్నదానిపై కోటి సంతకాలు చేయించాలి

వైసీపీ పార్టీ నేతలు నిర్వహిస్తున్న కోటి సంతకాల ర్యాలీలు " ప్రజాస్వామ్యంపై మరో దాడి మాత్రమే

రామాపురం మండలం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి

**రామాపురం డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** రామాపురం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామాపురం మండలం టిడిపి అధ్యక్షులు గాలివీటి సురేంద్రారెడ్డి గారు మాట్లాడుతూ వైసీపీ కోటి సంతకాల సేకరణ, ర్యాలీలు చేయాల్సింది పీపీపీ విధానంపై కాదు. 2024 ఎన్నికల్లో ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు ప్రజలు దింపేశారో దానిపై కోటి సంతకాలు సేకరించాలి అని అన్నారు. ప్రజలు వైసీపీకి కనీసం ప్రధాన ప్రతిపక్ష హొదా కూడా లేకుండా ఎందుకు చేశారో దానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించాలి అని అన్నారు.వైసీపీ నాయకులను ప్రజలు ఎందుకు చిత్తుచిత్తుగా ఓడించారో దానికి కోటి సంతకాలు సేకరించాలి అని ఏద్దేవా చేశారు.

వైసీపీ ప్రభుత్వం పాలనలో

- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.
- అభివృద్ధి పనులు ఆపేశారు.
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.
- యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు.
- రైతులు, మహిళలు, పేదలు వైసీపీ ప్రభుత్వం వల్ల తీవ్రంగా నష్టపోయారు అని మండి పడ్డారు.




ఇవన్నీ మర్చిపోయి ఇప్పుడు సంతకాల పేరుతో నాటకం ఆడడం అంటే ఈ వైసీపీ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై ఒక్కరోజు కూడా రోడ్డెక్కని వైసీపీ నాయకులు,ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నాటకీయ ఉద్యమాలు చేయడం హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, తప్పులను కప్పిపుచ్చుకోవడానికిఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల వైసీపీ వైఫల్యాలు మరింత బహిర్గతమవుతున్నాయి అని అన్నారు.కోటి సంతకాలు అనే డ్రామాలతో కాదు ఎమీ వైసీపీ ప్రభుత్వంలో చేసిన మీ అక్రమాలే మీ వైసీపీ పాలనకు సర్టిఫికేట్ అని అన్నారు.రాష్ట్రాన్ని వైసీపీ కుంటుపెట్టిన చరిత్రను ప్రజలు మరిచిపోలేదు. ప్రజలు అన్నీ చూస్తున్నారు అని వాపోయారు.వైసీపీ నాయకత్వం ముందుగా తమ పాలనలో చేసిన తప్పులకుప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ మార్పురి చెన్నకృష్ణారెడ్డి గారు నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి డివీఎంసీ మెంబర్ గంపల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# రాయచోటిలో కోటి సంతకాల ర్యాలీ గ్రాండ్ సక్సెస్



జనసంద్రమైన రాయచోటి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాయచోటిలో ప్రజాగర్జన

ఉప్పెనలా అన్నమయ్య జిల్లాలో కోటి సంతకాల సమరం

రాయచోటిలో గర్జించిన ప్రజా స్వరం

వైద్యవిద్యను కాపాడుకు నేందుకు కదం తొక్కిన ప్రజలు

ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ భగ్గుమన్న అన్నమయ్య జిల్లా ప్రజలు

అన్నమయ్య జిల్లాలో సేకరించిన 3 లక్షలకు పైగా కోటి సంతకాల పత్రాలను వాహనంలో నింపిరాయచోటి పట్టణం చెక్ పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

స్వచ్ఛంధంగా,వేలాదిగా తరలివచ్చిన యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు,వైఎస్ఆర్ సీపీ శ్రేణులు

అన్నమయ్య జిల్లాలోని 3 లక్షల కోటి సంతకాల పత్రాలను నింపిన వాహనానికి జెండా ఊపి రాయచోటి నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి పంపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి,ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి, కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజక వర్గ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర వైఎస్ఆర్ సిపి నేతలు

**రాయచోటి డిసెంబర్ 15 ప్రజా జ్యోతి :** మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం అన్నమయ్య జిల్లాలో మహోద్యమంగా మారింది. పేదల వైద్యవిద్య హక్కును కాపాడాలన్న సంకల్పంతో సాగిన ఈ ఉద్యమం రాయచోటి పట్టణాన్ని కదిలించింది. అన్నమయ్య జిల్లా కేంద్రం నుంచి తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల పత్రాల తరలింపు సందర్భంగా రాయచోటిలో నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. జిల్లాలో సేకరించిన 3 లక్షల సంతకాల పత్రాలతో నింపిన వాహనం రాయచోటి చెక్‌పోస్ట్ శివాలయం నుంచి బంగ్లా వరకు సాగిన ర్యాలీలో ప్రజాగ్రహం ప్రతిబింబించింది.

### స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రజలు

యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన గళం వినిపించారు. ప్రజల హక్కైన వైద్యవిద్యను ప్రైవేటు బినామీలకు అప్పగించడాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్యవిద్య ఉండాలి

మెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అధునాతన వైద్యసేవలు అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు. పిపిపి మోడల్ పేరుతో ప్రజా వైద్యంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని నినదించారు.

### ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ నేతలు

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి రమేష్ యాదవ్, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మదనపల్లె నియోజకవర్గ ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ,పుంగనూరు నేతలు శ్రీనాథ రెడ్డి,అనూష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నినాదాలతో హోరెత్తిన రాయచోటి"వైద్యవిద్య అమ్మకానికి కాదు %-% ఇది ప్రజల హక్కు","పిపిపి మోడల్ రద్దు చేయాలి","ప్రజా వైద్యంపై కూటమి కుట్రలను తిప్పికొడదాం"అంటూ నినాదాలతో రాయచోటి పట్టణం హోరెత్తింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com